# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 30-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 317 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఏపీలో మరో భారీ ప్రాజెక్టు...

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఉండవల్లిలోని తన నివాసంలో నీటిపారుదల శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి... రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు భారీ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుందని చంద్రబాబు తెలిపారు.

### రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చేది కాంట్రాక్టర్లే

రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చేది కాంట్రాక్టర్లేనని, అలాంటి కాంట్రాక్టర్ల వ్యవస్థను గత ప్రభుత్వం చంపేసిందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లను దోచేస్తే, తమ ప్రభుత్వం వారిని అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రభుత్వ పథకాలను రద్దు చేసిందని ఆరోపించారు.



## కన్హా శాంతివనాన్ని సందర్శించిన
# సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి,డిసెంబర్29,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కబ్జా శాంతివనాన్ని సందర్శించారు సీఎం రేవంత్ రెడ్డి.ఈ సందర్భంగా అక్కడ చిన్నారులు, విద్యార్థులకు నేర్పించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను ప్రదర్శించిన అక్కడి విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీ రామ్ చంద్ర మిషన్ అధ్యక్షులు, హార్ట్ ఫుల్ నెస్ 'గ్లోబల్ గైడ్, ఆధ్యాత్మికవేత్త గౌరవ కమలేష్ పటేల్ (దాజీ) స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. వనమంతా తిప్పి చూపించారు. కన్హాశాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ లో వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎంకు వివరించారు.

## భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు
# చూస్తున్నాయి

### మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ

- ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమం
- తాజా ఎపిసోడ్ లో సినిమా రంగం గురించి మాట్లాడిన ప్రధాని
- తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన



హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు.వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.



## కేటీఆర్ పై ప్రేమను చాటుతూ పాటపాడిన
# తనయుడు హిమాన్షు

- తనయుడు హిమాన్షు ఇచ్చిన పుట్టిన రోజు కానుకకు ఫిదా అయిన కేటీఆర్
- తనపై ప్రేమను చాటుతూ కుమారుడు హిమాన్షు పాడిన పాటను సోషల్ మీడియాలో షేర్ చేసిన కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తనయుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను కనబరుస్తూ ప్రశంసలు పొందుతున్నాడు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు కావడంతో అతను నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్నాయి. గత ఏడాది ఓ ఇంగ్లిష్ సాంగ్ (గోల్డెన్ అవర్) ఆలపించి అందరి మన్ననలు పొందారు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాన్ని తెలియజేస్తూ హిమాన్షు ఓ పాట పాడాడు. కేటీఆర్ పుట్టిన రోజు కానుకగా జులైలోనే హిమాన్షు ఓ పాట పాడాడు. యానిమల్ మూవీలోని 'ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను హిమాన్షు రికార్డు చేశాడు. అయితే ఈ పాటను తాజాగా కేటీఆర్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్టు చేస్తూ.. తన పుట్టిన రోజు కానుకగా తన కొడుకు హిమాన్షు ఈ పాటను పాడాడని పేర్కొన్నాడు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని విడుదల చేయలేదన్నారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మరోసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందంటూ కితాబు ఇచ్చారు. ఈ కష్టతరమైన ఏడాదిలో తనకు దక్కిన ఉత్తమ బహుమతి అని కేటీఆర్ హిమాన్షును ప్రశంసించారు. తన గాత్రంతో ఉత్తమ బహుమతి అందించిన కుమారుడు బింకు (హిమాన్షు)కు ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఓ తండ్రిగా గర్వపడుతున్నానన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి
# కేంద్రం ప్రకటన

- మంత్రి కోమటిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్
- కోమటిరెడ్డిని ఫోన్ లో అభినందించిన రేవంత్ రెడ్డి
- మీ కృషి వల్లేనంటూ బదులిచ్చిన కోమటిరెడ్డి



హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియకు కేంద్రం ప్రకటన చేయడం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడడంతో... మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ... మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మీ సహకారం వల్ల తిరిగి ప్రారంభమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రధాని మోదీకి కృతజ్ఞతలు
# తెలిపిన నాగార్జున



- అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రత్యేక ప్రస్తావన
- మోదీ మాటలు తమకు అమితానందం కలిగించాయన్న నాగార్జున

హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీకి టాలీవుడ్ సీనియర్ హీరో నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఎందుకంటే... ఇవాళ మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రస్తావించారు. తెలుగు సినిమా స్థాయిని పెంచిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని, ఆయన తన సినిమాల్లో భారతీయ విలువలు, సంప్రదాయాలను, సంస్కృతిని చక్కగా చూపించేవారని మోదీ కొనియాడారు. దీనిపై నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఐకానిక్ దిగ్గజాల సరసన మా నాన్న గారిని కూడా గౌరవించినందుకు ప్రధానమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అది కూడా, మా నాన్న గారి శతజయంతి వేళ ఈ ప్రస్తావన తెచ్చినందుకు ధన్యవాదాలు. భారతీయ సినీ రంగం పట్ల ఆయన దూరదృష్టి, ఆయన అందించిన సేవలు అనేక తరాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ఇవాళ మీ ప్రత్యేక ప్రస్తావనతో మా కుటుంబానికి, మా నాన్న గారి నటనను ప్రేమించే అసంఖ్యాక అభిమానులకు అమిత సంతోషం కలిగింది" అని నాగార్జున వివరించారు.

## ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ
# జైలుకెళ్లడం ఖాయం

### మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి

### సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి

- మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) ఓఆర్ఆర్ టోల్ లీజు అంశంలో కేసీఆర్, కేటీఆర్ లను ఇరికించేందుకే హరీశ్ రావు అసెంబ్లీలో సిట్ కోరారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మామ మీద కోపంతోనూ, బావమరిది మీద కోపంతోనో హరీశ్ రావు విచారణ కోరారని, సీఎం విచారణకు ఆదేశించారని వివరించారు. ఓఆర్ఆర్ అమ్ముకున్న వాళ్లపై విచారణకు జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్ముకుందని ఆరోపించారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నడుస్తోందని... ఇందులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని, ఓఆర్ఆర్ వ్యవహారంలోనూ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.



# కజకిస్థాన్‌లో కూలిపోయిన విమానం

- తమ నగరంలో పరిస్థితుల కారణంగానే విమానం కూలిపోయిందన్న పుతిన్
- అజర్ బైజాన్ అధ్యక్షుడు అలియేవ్ కు క్షమాపణ
- నేరాన్ని అంగీకరించాల్సిందేనంటూ అలియేవ్ స్పష్టీకరణ



డిసెంబర్29,(నిజం చెపుతాం) గ్రోజ్నీ నగరంలోని పరిస్థితుల కారణంగా అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం కూలిపోవడం పట్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ కు క్షమాపణలు చెప్పడం తెలిసిందే. అయితే, పుతిన్ క్షమాపణల పట్ల అలియేవ్ ఏమాత్రం సంతృప్తి చెందినట్టు కనిపించడంలేదు. రష్యా గడ్డపై నుంచి జరిగిన కాల్పుల కారణంగానే తమ విమానం కూలిపోయిందని ఆయన ఇవాళ ఆరోపించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందే అయినా, ఆ ప్రమాదానికి గల కారణాన్ని దాచేందుకు రష్యా ప్రయత్నించిందని అన్నారు.



## కేటీఆర్ పై కేసుతో బీజేపీకి,
# ప్రధానికి ఏం సంబంధం?

- రఘునందన్ రావు

హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెపుతాం) కేంద్రాన్ని ఎదిరించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించడం పట్ల బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు పెడతారని, కోర్టు ముందు నిలబెడతారని... ఇందులో కేంద్రం పాత్ర ఏముంటుందని అన్నారు. కేసులతో భయపెట్టాలని తాము అనుకుంటే మొదట కేసీఆర్ నే ఎత్తుకెళ్లేవాళ్లమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చచ్చిన పాముల వంటివారని, ఉనికిని చాటుకోవడానికే కేటీఆర్, కవిత, హరీశ్ రావు వంటి వారు ఎక్కడో ఓ చోట మాట్లాడుతుంటారని విమర్శించారు. కవిత ఓ మహిళ కాబట్టి సరిపోయిందని, లేకపోతే ఆమె చేసిన వ్యాఖ్యలకు తన సమాధానం మరోలా ఉండేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు
# ఏర్పాట్లు షురూ

- ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు శ్రీశైలం ఆలయంలో బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చిన ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం,డిసెంబర్29,(నిజం చెపుతాం) ఏపీలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి1వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకు దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు శనివారం పలు పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఆయన వెంట సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. పార్కింగ్ ప్రదేశాలతో పాటు సాంస్కృతిక ప్రదర్శన వేదిక, ఏనుగుల చెరువు కట్ట తదితర ప్రదేశాలను వారు పరిశీలించారు. గంగాధర మండపం నుంచి నంది గుడి వరకూ ప్రధాన రహదారికి ఇరువైపుల భక్తులు సేద తీరేందుకు గానూ తాత్కాలిక షెడ్‌లను ఏర్పాటు చేయాలని ఈవో ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ షెడ్లలో గ్రీన్ మ్యాట్లు కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు.



# పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ డిసెంబర్ 29 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం రిజిస్ట్రార్ నంబర్ 2616/82 ఆధ్వర్యంలో నేడు మార్కండేయ ఫంక్షన్ హాల్, కుండల బజార్ వద్ద 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.సంఘం అధ్యక్షులు జెల్లా రాంబాబు మాట్లాడుతూ పద్మశాలీ సామాజిక అభివృద్ధికి సంఘం చేసే కృషిని వివరించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలీ యువత సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సమాజ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తానని, అలాగే నూతన భవనం నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.సంఘం ముఖ్య సభ్యులు:జెల్లా రాంబాబు (అధ్యక్షుడు)రామాప్రసాద్ (ప్రధాన




కార్యదర్శి)మసురం కృష్ణమూర్తి (కోశాధికారి)యర్రమాద రాములు (శాశ్వత గౌరవ అధ్యక్షుడు)పిల్లలమర్రి రమేష్, జిల్లా ప్రభాకర్ రావు, బొల్ల లక్ష్మీనారాయణ (ఉపాధ్యక్షులు)రావిరాల నాగేందర్, ముషం సర్సింహ ప్రసాద్, పిల్లలమర్రి ప్రసాద్ (సహాయ కార్యదర్శులు)ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వారి సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీలు పద్మశాలి సంఘ సభ్యులు మహిళా సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల, పేద కుటుంబాల అభివృద్ధి కోసం మున్ముందు ఎక్కువ నిధులు కేటాయిస్తామని చెప్పారు

# విశ్వహిందూ పరిషత్ శిక్షణ విజయవంతం...

మిర్యాలగూడ డిసెంబర్ 29 (నిజం న్యూస్) విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ప్రశిక్షణ వర్గం మిర్యాలగూడ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సౌతిండియా ఏండీ ఆరీనాథ్ (భాగ్యనగర క్షేత్ర సత్సంగ్ ప్రముఖ్) మాట్లాడుతూ, హిందూ సమాజం సంఘటితంగా లేనిదే అన్యమతస్తులు హిందూ దేవాలయాలపై దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం ఏకమై ఉండాల్సిన అవసరం:ఆరీనాథ్ గారు తన ప్రసంగంలో హిందూ సమాజం లవ్ జీహాద్, మతమార్పిడి, మరియు మానసిక దుర్భలతల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టంగా చర్చించారు. అన్యమత మాఫియాలు అమాయక హిందువులను మత మార్పిడికి గురిచేసి, దేశ రక్షణకు ప్రమాదకరంగా మారే పరిస్థితులను సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సంఘటితంగా ఎదుర్కోవలసిన పిలుపు:హిందువులు ఏకమై దేశ ద్రోహులు, ఉగ్రవాదులు, మరియు విదేశీ చొరబాటుదారులను తరిమికొట్టే వరకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సభలో ముఖ్యులు:ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ కార్యదర్శి గంజి సుధాకర్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, మాతృశక్తి విభాగ సంయోజక




సత్యవతి, జిల్లా సహకార కార్యదర్శి సంపత్ వర్మ పాల్గొన్నారు.ప్రముఖంగా భాగ్యనగర ప్రాంతం నుండి సంఘ సేవకులు బస్వల, నరసింహ, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.గ్రామస్థాయిలో సమావేశాలు:సమావేశంలో ప్రతి గ్రామంలో సత్సంగ్ నిర్వహణకు



ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలో మరింత విస్తృతంగా హిందూ సమాజం సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశం హిందూ సమాజం ఏకత్వానికి మార్గదర్శకంగా నిలిచిందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.

# రాగ్యా నాయక్‌కు ఘన నివాళులర్పించిన గిరిజన నాయకులు

మిర్యాలగూడ డిసెంబర్ 29 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో దివంగత మాజీ శాసనసభ్యులు ధీరావత్ రాగ్యా నాయక్ గారి 23వ వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధానావత్ చిట్టిబాబు నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్ నాయక్, టి జి యు ఎస్ నాయకులు సైదులు నాయక్, భాషా నాయక్, ఎం ఈ ఓ బాలాజీ నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, "గిరిజనుల అభివృద్ధి కోసం ధీరావత్ రాగ్యా నాయక్ గారు చేసిన సేవలు చిరస్మరణీయాలు. ఆయన బడుగు బలహీనవర్గాల కోసం రాజకీయ చైతన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి. వారి ఆశయ సాధన కోసం మేము నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు సింగ్, సేవ్యా నాయక్, ధర్మా నాయక్, గోపి నాయక్, చందు నాయక్, బాలు నాయక్, నరసింహ నాయక్, హరి నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, మోతీలాల్ నాయక్, పంతులు నాయక్, మక్లా నాయక్, నెహ్రూ నాయక్, హరి, హేమా నాయక్, కోట నాయక్, గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కుర్ర శ్రీను, చీన్య నాయక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.రాగ్యా నాయక్ గారి రాజకీయ చైతన్యాన్ని కొనసాగిస్తూ, వారి ఆశయ సాధనలో నిరంతరం పాటుపడతామనే సంకల్పాన్ని వ్యక్తం చేసిన గిరిజన నాయకులు.



# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ100 వసంతాల సందర్భంగా కూనూరు గ్రామంలో జెండా ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 29(నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ100 వసంతాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు భువనగిరి మండల పరిధిలోని కూనూరు గ్రామంలో ఎర్ర జెండాను సిపిఐ ఏషాల అశోక్ ఆవిష్కరించి జరిగింది. ఈ సందర్భంగా వేషాల అశోక్ మాట్లాడుతూ... భారతదేశంలో మొట్ట మొదటి సారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు నలభై ఐదు వందల మంది తెలంగాణ గడ్డ కొరకు అమరులై హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. దేశ స్వాతంత్రం కొరకు కార్మికుల హక్కుల కొరకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కొరకు ఫ్యూడల్ ప్రభువుల నుంచి విముక్తి కొరకు తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో వేలాది మంది అమరులై ఈ నేల తల్లి రుణం తీర్చుకున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్ట మొదటిగా అంగీకారం తెలియజేసి తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ దేనని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో అనేక పార్టీలో ఉద్భవిస్తూ తెరమరుగు కావడం మనం చూస్తున్నాం కానీ ధనస్వామ్యం కార్పొరేట్ సామ్యం రాజ్య మేలుతున్న ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ తన బలానికి తగ్గ విధంగా శాసనసభ పార్లమెంట్లో ప్రాతినిధ్యం పొందలేక పోయినప్పటికీ ఈనాటికి లక్షల మంది పార్టీ సభ్యులు కోట్ల మంది కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థి యువజనులు మహిళలు ఉపాధ్యాయులు దళితులు గిరిజనులు చిన్న సన్న కారు వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి రాములు,గ్రామ నాయకులు వడి శ్రీను, పాశం రాములు,మరిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి ధన్యవాదాలు తెలిపిన తుర్కపల్లి కుమ్మరులు

తుర్కపల్లి, డిసెంబర్ 29(నిజం చెపుతాం) :తెలంగాణ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల్లో తరతరాలుగా గ్రామ దేవతల ఆలయాల్లో పూజలు చేస్తూ,కులవృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుమ్మరులను ఆలయ పూజరులుగా గుర్తించి,దీప,ధూప నైవేద్యాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పెద్దల సభలో తన గొంతును వినిపించిన, బీసీల ఐక్యత బలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,చింతపండు నవీన్ కుమార్ ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో ఆదివారం రోజున తుర్కపల్లి మండల కుమ్మర సంఘం నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో కుమ్మరులు అభివృద్ధి చెందాలని, గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మరులకు పూజరులుగా గుర్తింపు వచ్చే విధంగా తన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.రాబోవు రోజుల్లో కుమ్మరులను కూడా చట్టసభల్లోకి వెళ్ళేల కృషి చేస్తానని హామీనిచ్చారు. బీసీలు ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, ఉపాధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ,రేణిగుంట భాస్కర్,ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ దేవరుప్పుల మల్లేష్,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ,నాగాయపల్లి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,మీడియా కోఆర్డినేటర్ జీవిలకపల్లి మహేష్,మండల్ యూత్ అధ్యక్షుడు తీగుళ్ల బాలక్రిష్ణ,జాగిల్ల పురంరాములు,నాగాయపల్లి మల్లేష్,వెంకటయ్య,జాగిల్లపురం బాలకృష్ణ,అన్నారం శంకరయ్య, బాబు, ఆలేటి రాజు,తీగుళ్ల వెంకటేష్,మధు,నాగాయపల్లి నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.



# సర్వే నెం. 409 ప్రభుత్వ భూమిని ఆక్రమదారుల నుండి కాపాడండి

### -కసిరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

వలిగొండ డిసెంబర్ 29 (నిజం చెపుతాం)మండల పరిధిలోని అరూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 409 శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రక్కన గల ప్రభుత్వ భూమిని శ్రీ మల్లికార్జున స్వామి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఆరూరు గ్రామ ప్రజలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి 409 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమదారులు ఆక్రమిస్తునందున ఆక్రమదారుల నుండి భూమిని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆరూరు గ్రామ శివారులో గల గొర్రెల పెంపకం దారులు గొర్రెలు మేపుకొనుటకు వీలు లేకుండా పక్క భూమి గల వారు అక్రమిస్తున్నందున ఇట్టి భూమిని ఆక్రమణ గురి కాకుండా చూడాలని గొర్రె పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు కసిర బోయిన లింగయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు జింకల వెంకటేశం, పాల సంఘం చైర్మన్ రెబ్బ సత్తయ్య, తుమ్మల శ్రీనివాస్, బుర్ర శ్రీశైలం, మర్రి అంజయ్య గడ్డల నరసింహ, జినుకల్ అంజయ్య, కడారు ఉప్పలయ్య, పెరబోయిన శివమల్లు, కసరబోయిన చిన్న అంజయ్య, కొత్త నవీన్, కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# దురాజ్పల్లి పెద్దగట్టు జాతరకు 100 కోట్లు నిర్వహించాలని నల్గొండ జిల్లా యాదవ సంఘం కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్



మాడుగుల పల్లి మండలం డిసెంబర్ 29 (నిజం చెప్తాను) మాడుగులపల్లి మండలంలో నల్గొండ జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద జాతరైన సూర్యాపేట దురాజ్పల్లి పెద్దగట్టు జాతర ప్రభుత్వం చొరవ తీసుకొని 100 కోట్లు నిర్వహించి ప్రజలకు అక్కడ ఉన్న ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం మరుగుదొడ్లు స్నానపు గదులు సిసి రోడ్లు అన్ని విధాలుగా ఏర్పాటు చేయాలని ఫిబ్రవరిలో జరిగే జాతరకు 16 నుంచి 20 వరకు జరుగుతుంది కావున ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి జాతర విషయాన్ని గుర్తుంచుకోని మంత్రులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు గడ్డమీద సైదులు యాదవ్ మరియు ఊరుబండి సైదులు యాదవ్ కొమ్ము నాగయ్య తగుల్ల వెంకన్న ఊరు బండి నాగరాజు తగుల్ల శివ యాదవ్ అశోక్ కునుకుంట్ల వెంకన్న లింగయ్య కొండయ్య వెంకన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



వలిగొండ డిసెంబర్ 29 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుతాయో అని అనేకమంది ఉద్యమకారులు ఆశగా ఎదురు చూస్తున్నారని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆదివారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఉద్యమకారులు ఇప్పటికే అనేక కారణాలవల్ల కొంతమంది చనిపోయారని, మరికొంతమంది రోడ్డుమీద అడ్డా కూలీలుగా బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యమకారులను మరిచిపోవడం దుర్మార్గమని ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదని, అలాంటప్పుడు ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తించనందువల్లనే ఓడించామని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరుస్తామని చెప్పడంతో ప్రస్తుత ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో భాగస్వాములమైన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఆయన అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత




వలిగొండ డిసెంబర్ 29 (నిజం చెపుతాం) మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం బాబురావు చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందగా సమాచారం తెలిసిన వెంటనే ఫోన్ కాల్ ద్వారా ఆ కుటుంబాన్ని పరామర్శించి అక్కడికి ఏజేఆర్ టీం సభ్యులను పంపించి మృతుని కుటుంబ సభ్యులకి ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి గ్రామ ప్రముఖులు, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాగ్యా నాయక్ ప్రస్థానం రాబోవు తరాలకు ఆదర్శం



### - బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, డిసెంబర్ 29(నిజం న్యూస్)దివంగత నేత స్వర్గీయ ధీరావత్ రాగ్యా నాయక్ 23వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని రాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కాలినడకన బస్టాండ్ వద్ద గల రాగ్యా నాయక్ విగ్రహం వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మన గిరిజన నాయకుడు, మహానేత రాగ్యా నాయక్ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం గర్వకారణం. వారి రాజకీయ ప్రస్థానం రాబోవు తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. వారివారి ఆశయాలతో ఎన్నికల సమయంలో ప్రారంభించిన సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కార్యక్రమం మన విజయానికి మేల్కొలుపు అయింది" అని పేర్కొన్నారు."వారు భౌతికంగా మనతో లేకపోయినా, వారి సిద్ధాంతాలు ఇంకా మన హృదయాల్లో సజీవంగా ఉన్నాయి" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, రాగ్యా నాయక్ అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత స్వర్గీయ శ్రీ., ధీరావత్ రాగ్యా నాయక్ 23 వ వర్ధంతి వేడుకలు



తిరుమలగిరి సాగర్. డిసెంబర్ 29( నిజం న్యూస్ ):- మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ శ్రీ ధీరావత్ రాగ్యా నాయక్ 23వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి,వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్ మాట్లాడుతూ మన గిరిజన నాయకులు స్వర్గీయ రాగ్యా నాయక్ ను స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు.. వారి రాజకీయ ప్రస్థానం ఎంతోమంది రాబోవు తరాలకు ఆదర్శం అని అన్నారు..వారు మన నుంచి భౌతికంగా దూరమై 23 సంవత్సరాలు పూర్తవుతున్నా వారి ఆశయాలు, వారి సిద్ధాంతాలు, వారి కీర్తి ఇంకా మన అందరిలో సజీవంగానే ఉన్నాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల %ూ% సెల్ అధ్యక్షులు బాలు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొమ్ము సాయి నాయుడు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు సూరి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి నాయక్, మండల నాయకులు హచ్చు నాయక్, పాండు రంగా, కొండల్, నరేష్, లాలు, శ్రీను,చెర్కు యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యని యువత ఆదర్శంగా తీసుకోవాలి..

## - టిఎస్సివి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది నర్రి స్వామి

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29,నిజంచెపుతాం):మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల మల్లారెడ్డిగూడ గ్రామంలో మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరంఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి,భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి,చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మొట్టమొదటి తెలంగాణ తొలి అమరుడు వారి యొక్క త్యాగఫలమే నేటి తెలంగాణ మల్లారెడ్డి గూడెం గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరం. తెలంగాణ జనాభాలో 50 లక్షల కురుమలున్న సామాజిక వర్గం నుంచి చట్టజబల్లో ప్రాతినిధ్యం ఊహించే వరకు ప్రతి ఒక్క కురుమ కంకణ బద్ధులై పని చేయాలని యువత దొడ్డి కొమురయ ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ, మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం నాయకులు ,దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు అనేకమంది కురుమ కుల అభిమానులు,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు, ప్రజలందరూ పాల్గొన్నారు.



# ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు

## - మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ డిసెంబర్ 29 (నిజం న్యూస్)మిర్యాలగూడ: నూతన సంవత్సర వేడుకలను ఇంట్లోనే నిర్వహించుకోవాలని మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31వ తేదీ రాత్రి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, పట్టణంలోని ప్రధాన జంక్షన్లలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. డిజే కార్యక్రమాలకు ఎలాంటి అనుమతి లేదని, అనుమతి లేకుండా సౌండ్ బాక్సులు పెట్టరాదని, అధిక శబ్దాలతో మోటార్ సైకిల్ లతో పట్టణ రోడ్లపై తిరగరాదని ప్రజలకు సూచించారు. అలాగే బాణాసంచా కాల్చకుండా ప్రజలు చట్టాన్ని గౌరవించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులతో సురక్షితంగా జరుపుకోవాలని డిఎస్పీ రాజశేఖర్ రాజు విజ్ఞప్తి చేశారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




రాజాపేట,డిసెంబర్29(నిజంచెపుతాం) రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా బింగి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఆడెపు సత్యనారాయణ,బింగి నగేష్ ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం కార్యవర్గ సభ్యులకు సహచర సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్,కటకం పెద్ద వెంకటేష్, బింగి రమేష్, లోక శ్రీశైలం,కటకం చిన్న వెంకటేష్, బల్ల సుదర్శన్,నల్ల అశోక్,బల్ల మురళితదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి ధన్యవాదాలు తెలిపిన తుర్కపల్లి కుమ్మరులు



తుర్కపల్లి, డిసెంబర్ 29(నిజం చెపుతాం) : తెలంగాణ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల్లో తరతరాలుగా గ్రామ దేవతల ఆలయాల్లో పూజలు చేస్తూ,కులవృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుమ్మరులను ఆలయ పూజరులుగా గుర్తించి,దీప,ధూప నైవేద్యాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పెద్దల సభలో తన గొంతును వినిపించిన, బీసీల ఐక్యత బలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,చింతపండు నవీన్ కుమార్ ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో ఆదివారం రోజున తుర్కపల్లి మండల కుమ్మర సంఘం నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో కుమ్మరులు అభివృద్ధి చెందాలని, గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మరులకు పూజరులుగా గుర్తింపు వచ్చే విధంగా తన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.రాబోవు రోజుల్లో కుమ్మరులను కూడా చట్టసభల్లోకి వెళ్ళేల కృషి చేస్తానని హామీనిచ్చారు. బీసీలు ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, ఉపాధ్యక్షులు ఇంద్రపాల సత్యనారాయణ,రేణిగుంట భాస్కర్,ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ దేవరుప్పుల మల్లేష్,ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ,నాగాయపల్లి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,మీడియా కోఆర్డినేటర్ జీవిలకపల్లి మహేష్,మండల్ యూత్ అధ్యక్షుడు తీగుళ్ల బాలక్రిష్ణ,జాగిల్ల పురంరాములు,నాగాయపల్లి మల్లేష్,వెంకటయ్య,జాగిల్లపురం బాలకృష్ణ,అన్నారం శంకరయ్య, బాబు, ఆలేటి రాజు,తీగుళ్ల వెంకటేష్,మధు,నాగాయపల్లి నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

# టీ.ఎం.జీ.ఈ.ఏ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా బండారి ప్రసాద్ ఎన్నిక




ఆలేరు డిసెంబర్ 29 (నిజం చెపుతాం) తెలంగాణ స్టేట్ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ఎగ్జిక్యుటివ్ మెంబర్ గా బండారి ప్రసాద్ ముదిరాజ్ ఎన్నిక తెలంగాణ స్టేట్ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ శ్రీనగర్ కాలనీ లోని హొటల్ ఇన్ఫోర నందు జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు అందరూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ను స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకోవడం జరిగింది. స్టేట్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా జంగయ్య ముదిరాజ్ మిగతా సభ్యులు నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు ప్రసాద్ ముదిరాజ్ కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలకు విజ్ఞప్తి/న్యూసెన్స్ చేసేవారిక పోలీస్ వారి హెచ్చరిక

**- నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు**

**- సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జగన్‌లి**

**- పోలీసు శాఖ తరుపున పౌరులందరికి,ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు**




సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29,(నిజంచెపుతాం):న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలను పాటించవల్సిందిగా విజ్ఞప్తి. నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా,అన్ని జాగ్రతల తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగన్ తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్29,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోనిమల్లారెడ్డి గూడెం బిజెపి మాజీ బూత్ అధ్యక్షులు పందుల విజయ్ కుమార్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డా.బూర నర్సయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో బిజెపి నారాయణపురం మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,బిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ



మిర్యాలగూడ డిసెంబర్ 29 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణను పూర్తి చేసిన మహిళలకు శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ అహ్మద్ చావుష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహ్మద్ చావుష్ మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అందిస్తున్న ఉచిత శిక్షణ గొప్ప అవకాశం. కుట్టు మిషన్ శిక్షణతో పాటు క్లాత్ కటింగ్ వంటి ప్రాథమిక అంశాలను నేర్పించడం ద్వారా మహిళలు స్వతంత్రంగా జీవించగలుగుతారు" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రియాజ్, మహముద్, మస్తాన్వలి ఉల్లా, సుంకు శ్రీనివాస్, బాసిద్, గోరే, చౌదరి, కౌన్సిలర్ జానీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రాధాన్యతతో, మహిళల అభివృద్ధికి ఈ శిక్షణ ఎంతో మేలు చేస్తుందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయంవైద్య ఖర్చుల కు రూ.5 వేలు అందించిన మాజీ సర్పంచ్ మంగా బాలాజీనాయక్



గూడూరు ప్రజాప్రతినిధి డిసెంబర్ 29 నిజం చెబుతాం గూడూరు మండలం చకృతండా తండా గ్రామపంచాయతీ ప్రజల లో అనురాగాలు, అప్యాయతలు పెనవేసుకునే బంధమని చాటిచెబుతున్నారు ఈ దంపతులు. పుట్టిన ఊరికి, అందరితో కలిసి ఉంటున్న జనానికి ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తున్నారు. గూడూరు మండలం చకృతండా గ్రామానికి చెందిన బానోతు మంగాబాలాజీ నాయక్ సేవా కార్యక్రమాలు చేస్తూ నలుగురికి సాయ పడుతున్నారు. తండాలో ఎవరికీ ఏ ఆపదొచ్చిన తమకు తోచిన సాయాన్ని బాధిత కుటుంబాలకు అందిస్తున్నారు. గ్రామానికి చెందిన కాయితోజు చంద్రయ్య భార్య పద్మకు గొంతు క్యాన్సర్ రావడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో మెడిసిన్కు అయ్యే ఖర్చు మోయలేని భారమవుతోంది. విషయం తెలుసుకున్న మంగా బాలాజీనాయక్ ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుప్పాల రాంచంద్రు, బానోతు లింబా, లకావతు నరేశ్, లకావతు చంద్రు, లకావతు కిషన్, భూక్య బీమా, బానోతు ఉమా, అనిల్, బానోతు యాకూ పాల్గొన్నారు.

# వినూత్నంగా సెలూన్ లో 'లీడ్' మినీ లైబ్రరీ గ్రంథాలయాల ఆవశ్యకత పట్ల నిరంతర చైతన్యానికి కృషి

## - కాసుల రవికుమార్




నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 29(నిజం న్యూస్ )లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకుడు కవి కాసుల రవికుమార్ కుమారుడు వివేకాదిత్య పుట్టినరోజు సందర్భంగా నర్సంపేటలోని సుప్రీమ్ సెలూన్ లో 'లీడ్ మినీ లైబ్రరీ' ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయాల ఆవశ్యకత పట్ల ప్రతి ఒక్కరిలో చైతన్యం కలిగించే దిశగా కృషి చేస్తున్నట్లు కాసుల రవికుమార్ అన్నారు. ప్రతి పాఠశాలలో, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో గ్రంథాలయం ఉండాలని పిల్లలు చిన్నతనం నుండే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఇందులో భాగంగానే మొదటిసారి సెలూన్ కి పుస్తకాలను అందించినట్లు ఆయన తెలిపారు. పుస్తక ప్రియులు వీలైన ప్రతి చోట పుస్తకాల ప్రాధాన్యతను ఎలుగెత్తి చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల వివేక్, సాహితి సిరి, సుప్రీం సెలూన్ నిర్వాహకుడు రాము, ఎర్రబోయిన రాజశేఖర్, రవికాంత్, హైమద్, శ్రావణ్, శ్రీనివాస్, శ్రీను, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే పరిష్కారంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29,నిజంచెపుతాం)అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా నిరంతరం శక్తివంచన లేకుండా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సంస్థాన్ నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి. కార్యకర్తలకు కష్ట సుఖాలలో అండగా ఉంటూ మండల స్థాయిలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నటువంటి గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి నాయకత్వాన్ని కార్యకర్తలు అభిమానులు బలపరుస్తున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానంలో చూడాలని మండల ప్రజలు,కార్యకర్తలు,అభిమానులు కోరుకుంటున్నారు.

# ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్)సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ సమ్మెలో భాగంగా మానుకోటలోని ముత్యాలమ్మ తల్లి కి ఆదివారం బోనాలు సమర్పించి సమగ్ర శిక్ష అభియాన్ రెగ్యులర్ చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనస్సు మార్చి నా వైపు చూడాలని మిమ్మల్ని రెగ్యులర్ చేయమని దీవించాలని వేడుకోవడం జరిగింది. గత గత 20 రోజులుగా జరుగుతున్న సమ్మెలో భాగంగా రకరకాల వినూత్నమైన కార్యక్రమాలు చేస్తూ మా నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మమ్మల్ని గుర్తించి మీరు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు 16 కేజీబీవీ ప్రత్యేక అధికారములు వివిధ విభాగాల ఉద్యోగులు సింగర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా బండారు వెంకటరమణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్). హైదరాబాద్ కాచిగూడ అభినంద్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన స్థానిక సంస్థల లో 42% బీసీలకు అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రసంగించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన బండారు వెంకటరమణ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు నీల వెంకటేష్ కి, ఉపాధ్యక్షులు టి మురళీధర్ కి, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం కి, రాష్ట్ర కమిటీ సభ్యులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ,రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర జనాభాల్లో బీసీల సంఖ్య ఎక్కువ ఉన్నందున సర్పంచులుగా, మున్సిపాలిటీ చైర్మన్గా కార్పొరేటర్లుగా, అన్ని అన్ని రంగాలలో బీసీలను అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులను చేయించడానికి, మనకు రావాల్సిన 42% రిజర్వేషన్ ని రాజకీయంగా సాధించడం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి ఈరోజు నుండి పూర్తి కాలం పనిచేస్తూ మన బీసీల ఐక్యత కోసం కృషి చేస్తానని వారు తెలియజేశారు.అనంతరం నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**- వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందించిన మాజీ సర్పంచ్?మంగాబాలాజీనాయక్?**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్).ఊరంటే. ప్రజలు కాదని. అనురాగాలు,అప్యాయతలు పెనవేసుకునే బంధమని చాటిచెబుతున్నారు. ఈ దంపతులు. పుట్టిన ఊరికి అందరితో కలిసి ఉంటున్న జనానికి ఏ కష్టమొచ్చినా అండగానిలుస్తున్నారు.మహబూబాబాద్? జిల్లా గూడూరు మండలం చక్రుతండా గ్రామానికి చెందిన బానోతు మంగాబాలాజీ నాయక్? సేవా కార్యక్రమాలు చేస్తూ నలుగురికి సాయ పడుతున్నారు. తండాలో ఎవరికీ ఏ ఆపదొచ్చిన తమకు తోచిన సాయాన్ని బాధిత కుటుంబాలకు అందిస్తున్నారు. గ్రామానికి చెందిన కాయితోజు చంద్రయ్య భార్య పద్మకు గొంతు క్యాన్సర్? రావడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో మెడిసిన్స్?కు అయ్యే ఖర్చు మోయలేని భారమవుతోంది. విషయం తెలుసుకున్న మంగా బాలాజీనాయక్? ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుప్పాల రాంచంద్రు, బానోతు లింబా, లకావతు నరేశ్?, లకావతు చంద్రు, లకావతు కిషన్?, భూక్య బీమా, బానోతు ఉమా, అనిల్?, బానోతు యాకూ పాల్గొన్నారు.

## మైత్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు...



**- మైత్రి హాస్పిటల్ అధినేత డాక్టర్, బాలు నాయక్.**

మహ బూ బాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్). కేసముద్రం మండలంలోనిఈదుల పూసపల్లి గ్రామంలో మైత్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జి బాలు నాయక్ ఎమ్, డి జనరల్ ఫిజిషియన్ , డా: ఫైసల్, ఎమ్ ఎస్ ఆర్థో ట్రామా అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ హాజరై సుమారు 300 మంది నిరుపేదలు క్యాంపు కు హాజరై రోగ నిర్ధారణ పరీక్షలు అనగా బిపి షుగర్ అస్తమా లాంటి పరీక్షలు చేసి అవసరానికి అనుగుణంగా నెల రోజులకు సరిపడా మందులు ఉచితంగా అందచేయడం జరిగిందనీ డాక్టర్ బాలు నాయక్ తెలిపారు. ఈదుల పూసపల్లి గ్రామ ప్రజలు. మైత్రి మల్టీ స్పెషలిటీ వారి ఆరోగ్య శిబిర సేవలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా మైత్రి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ, మా మైత్రి హాస్పిటల్ లో అదునాతన సౌకర్యాలతో కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ఫైసల్ మాట్లాడుతూ. తీవ్రంగా మోకాళ్ళ నొప్పులతో బాధ పడేవారు ఇంజక్షన్స్ తో తగ్గించవచ్చని మోకాళ్ళ చిప్ప మార్పిడి అరుగుదల గుజ్జు పెరగడం తగ్గడం లాంటి అన్నింటిని కాళ్ళు చేతులు విరిగిన వారికి ప్రమాదం లో గాయపడిన వారికి రాడ్స్ వేసి మెరుగైన చికిత్స అందిస్తున్నామ్మని మా హిస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి హాస్పిటల్ సిబ్బంది , ఈదుల పూసపల్లి గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు బంద్ చేయించిన డిఎంహెచ్ఓ,డ్రగ్ ఇన్స్పెక్టర్

**- లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితం.**

**- మెడికల్ బిల్లులపై అధిక డబ్బులు వసూలు, జిఎస్టి బిల్లుల అవకతవకలపై.**

**- తూ తూ మంత్రంగా వ్యవహరించి చేతులు దులుపుకొని తమ చేతులు నింపుకున్న డిఎం హెచ్ ఓ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్.**

**- జిల్లా స్థాయి అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడి మీడియాకు మరియు జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కు వెల్లడించని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్.**

**- గిరిజన డాక్టర్లకు ఒక న్యాయం. అగ్ర కులానికి చెందిన డాక్టర్లకు ఒక న్యాయమా?.**

**- అగ్రవర్ణాల డాక్టర్లకు, వాటి యజమాన్యానికి కొమ్ముకాస్తున్న జిల్లా స్థాయి ఆరోగ్య శాఖ అధికారులు.**

**- అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిఎంహెచ్ఓ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జిల్లా స్థాయి ఆరోగ్యశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**- 300 రూపాయలు అదనంగా వసూళ్లకు పాల్పడ్డ శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ తో పాటు మెడికల్ షాప్ ను ఒక సంవత్సరం పాటు సీజ్ చేయాలని డిమాండ్.**

**- లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు.**

**- జిల్లా డీఎంహెచ్ఓ ఆఫీస్ ముట్టడి.**

**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో సెంటర్ వద్ద ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆదివారం మాట్లాడుతూ, గత రెండు నెలల క్రితం మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, మెడికల్ స్టోర్ లలో అధిక డబ్బులు వసూళ్లకు పాల్పడ్డ డాక్టర్ అర్జున్ రెడ్డి మెడికల్ షాప్ యాజమాన్యం ల పైన రాష్ట్ర హెల్త్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోగా విచారణ అనంతరం అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు బంద్ చేయడం జరిగింది. ఈ విషయంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తూతు మంత్రంగా వ్యవహరించి కేవలం రెండు రోజులు మాత్రమే బంద్ చేశారని అన్నారు. ఇది కేవలం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాట ఫలితమే అన్నారు. ఇంత జరిగినా కూడా మానుకోట డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కనీసం మీడియాకు వెల్లడించకుండా అదేవిధంగా జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కు కూడా తెలియపరచలేదు. ఇందులో ఉన్న ఆంతర్యం ఏంటి. మెడికల్ షాపు యాజమాన్యం దగ్గర ఎంత వసూలు చేశారు. అని డిమాండ్ చేశారు.గిరిజన డాక్టర్ కు ఒక న్యాయం అగ్రకుల డాక్టర్లకు ఒక న్యాయమా?.ఇదే మానుకోట జిల్లా కేంద్రంలో గిరిజన లంబాడి కులానికి చెందిన డాక్టర్ కేవలం రెండు రూపాయలు అధికంగా వసూలు చేసినందుకు అతనికి సంబంధించిన హాస్పిటల్ ను ఆరు రోజులు సీజ్ చేయడం జరిగింది. కానీ అగ్ర కులానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డాక్టర్ అర్జున్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ వాటి యాజమాన్యం 300 రూపాయలు అదనంగా వసూళ్లకు పాల్పడ్డా కూడా వారి వద్ద నుండి అవినీతి అక్రమాలకు పాల్పడి లంచం తీసుకుని



కేవలం శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ను రెండు రోజులు మాత్రమే బంద్ చేసి చేతులు దులుపుకొని వారి చేతులు నింపుకున్నారు. ఈ విధంగా ఎటువంటి పర్యవేక్షణలు చేయకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, లంచాలకు అలవాటు పడి డబ్బు ఇచ్చినోడికి ఒక న్యాయం, డబ్బులు ఇవ్వని వాడికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్న జిల్లా డిఎంహెచ్ ఓ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ లపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ డాక్టర్ అర్జున్ రెడ్డి వాటి యాజమాన్యం 300 రూపాయలు అధికంగా డబ్బులు వసూళ్లకు పాల్పడినందుకు ఆ హాస్పిటల్ ను ఒక సంవత్సరం పాటు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డీఎం హెచ్ ఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## జనసేన అధినేత సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే యువత కర్తవ్యం

**- పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వెల్తూరి నాగేష్**

తొర్రూరు డిసెంబర్ 29 (నిజం చెప్పుతాం)ఈరోజు పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో మండల నాయకులు పల్లెర్ల రమేష్ పస్త్రం లక్ష్మణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల మావేశము ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తూరి నగేష్ హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడితూ అధినేత ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యువత కదిలి రావాలని మన అధినేత నిత్యం ప్రజల్లోనే అంటున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా జనసేన పార్టీ ఉండబోతుందని అది నీకు ఆశయాలను అధినేత సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా జీవితకర్తవ్యం అని తెలిపారు తనతో పాటు మమేకమై యువత నడవాలని కోరారు ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య సలహాదారులు వడ్లూరి రజినీకాంత్ పెద్దవంగర మండల అధ్యక్షుడు



దేశెట్టి వెంకటేష్ మరియు రేగురి సాయికిరణ్ గాడి పెల్లి సంతోష్ తొర్రూరు మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్ జక్కుల శంకర్ గట్ల సతీష్ గద్దల అశోక్ ఈదురు పరశురాములు సునీల్, శోభన్, ఈదురు మహేష్ భాస్కర్ మరియు అమ్మపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గంధం సునీల్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 1997-98 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**- చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకొని మురిసిపోయిన స్నేహితులు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ,డిసెంబర్ 29 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997 98 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో త్వరలో నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశమైన 45 మంది విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత కలవడంతో ఉద్వేగానికి గురి అయ్యారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మురిసిపోయారు.కొందరు పిల్లలకు పెళ్లిళ్లు చేసి షటిల్ కాగా,మరికొందరు పిల్లలను చదివిస్తూ,మరికొందరు జీవితంలో ఒంటరితనం కుటుంబ భారంతో సతమతమవుతూ,కొందరు ఇంకా స్థిరపడక,అందరి కష్టసుఖాలను పంచుకొని కన్నీటి పర్యంతమైనారు.ఆనాటి గురువులను,తరగతి గది ముచ్చట్లను,పాఠశాల అనుభూతులను గుర్తుచేసుకొని పొంగిపోయారు.ఆనాటి రోజులు తిరిగి రావని గుర్తు చేసుకున్నారు.త్వరలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని దాని నిర్వాహన కోసం కమిటీ కూడా వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997 98



బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు సరిత,పావని,రాధిక,మైబుబి,చాంద్ బి, వినోద, వసంత, శ్రీదేవి, శ్రీదేవి, వంజుల, వినోద,నాగలక్ష్మి,సైదాబి,అమృత,నాగమణి,జ్యోతి,శోభ,షేక్ మీరా,వెంకన్న,హకీమ్,రమేష్,భూమేష్,మల్లయ్య,వీరన్న,మల్సూరు, లింగస్వామి,వీర చారి,జహంగీర్,వీరన్న, వీరమల్లు,శ్రీరాములు,నాగయ్య,ముత్తయ్య,సోమన్న,వెంకన్న,వెంకన్న,శీన ు,రాజేష్,రమేష్,సైదులు,సత్యనారాయణ,శ్రీను,రమేష్,వీరన్న,మల్సూర్,త దితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 29: భూపాలపల్లి పట్టణం లోని స్థానిక కలెక్టర్ కార్యాలయంకు ఎదురుగా గత 22 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమరు డిమాండ్లను నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆదివారం నాడు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మద్దతు తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి 7వేల వేతనంతో చాలీచాలని వేతనంతో జీవితాలను గడుపుతూ రాత్రనక పగలనక ప్రభుత్వ స్కూల్లో ఆఫీసులో ఉద్యోగమే ధ్యేయంగా, గవర్నమెంట్ ఆఫీసర్ల కంటే అధికమైన ప్రభుత్వ సమయం మరియు సేవా చేస్తూ జీవనం సాగిస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ వారికి ఆరోగ్య భీమా మరియు హెల్త్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పే స్కేల్ అమలు చేసి వారికి న్యాయం చేయాలి మరియు సమగ్ర శిక్షణ ఉద్యోగులు తమ జీవితాలను స్కూల్లకు పిల్లలకి అంకితం చేసి రాత్రనకా పగలనకా అనునిత్యం స్కూల్ లలో ప్రైవేటు స్కూళ్లతో పోటీగా ఇంటర్ విద్యార్థులను టెన్త్ విద్యార్థులను ఫస్ట్ క్లాస్ లో పాస్ చేయించడానికి రాష్ట్రంలో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు మరియు విద్యార్థినిల పట్ల, వారి ఆరోగ్యం పట్ల కన్నబిడ్డల కంటే ఎక్కువ సేవ చేస్తూ ప్రభుత్వానికి ఎటువంటి మచ్చ రాకుండా చూస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. వారి వేతనాన్ని పెంచి సమగ్ర శిక్షణ ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మికిర్యాల జనార్ధన్ రావు, జిల్లా నాయకులు అందె భాస్కరాచారి, పరకాల తెలుగుదేశం పార్టీ బాధ్యులు కందుకూరి నరేష్, బియ్యాల మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే ఆర్థిక భరోసా ఉంటుంది




**- బికేవలం రెండు ప్రీమియములు కట్టి కరెంట్ షాక్ తో మరణించిన సీతయ్య కుటుంబానికి 95,00,000 లక్షల క్లైమ్ ఇవ్వడం జరిగింది.**

**టాటా ఏఐఏ క్లస్టర్ హెడ్ వినోద్ కుమార్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,( నిజం న్యూస్)టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఖమ్మం బ్రాంచ్ నుండి 95, 00,000/- లక్షల క్లైమ్ ఇవ్వడం జరిగింది. కేవలం రెండు ప్రీమియంలు కట్టి కరెంట్ షాక్ తో మరణించిన సీతయ్య కుటుంబానికి 95,00,000/- లక్షల ఇన్సూరెన్స్ క్రైమ్ ఇచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగింది.ఖమ్మం పార్లమెంటు సభ్యులు, రఘురామ్ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి చెక్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాటా ఎఐఏ క్లస్టర్ హెడ్ వినోద్ కుమార్ , సీనియర్ బిజినెస్ మేనేజర్ దేవరపు రమేష్ , పార్ట్నర్ ముకుందరావు , సిబిఏ రామగోపీ , సిబిఏ ఉప్పలయ్య , ఏ బి ఏ ఎం శ్వేత , ఎస్ బి ఏ లు, వరప్రసాద్ ,నాగేందర్ ,శ్రీకాంత్ ,మోహన్ , విజయ్,వెంకట్ . అడ్వైజర్లు లీడర్లు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు

**- నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు గారి ఆధ్వర్యంలో**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 29(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గంలో కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు గారి బిజెపి పార్టీ లో కి చెన్నరావు పేట్ మండల బాపునగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీల కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఈ చేరికలు చెన్నారావుపేట మండలం మాజీ కన్వీనర్ దామర్ల శేఖర్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోత్ వీరమ్మ గార్ల ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో ఆహ్వానించడం జరిగింది బాదావత్ రాజు, బాదావత్ దల్లి ,బానోత్ లక్ష్మి, భూక్య రజి ,భూక్య ఇందిరమ్మ, భూక్య



మంగలి, బాదావత్ వీరమ్మ, గుగులోత్ క్రైకి, ధారావత్ భీమ్ దేవ్ తదితరులు పార్టీలో చేరికను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బిజెపి పార్టీ తోటి ఉందని శ్రీ నరేంద్ర మోడీ గారి దేశ అభివృద్ధికి ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాకకై కృషి చేస్తామని పార్టీ అభివృద్ధికి అనునిత్యం కృషి చేయడానికి మేము సైతం సిద్ధమని పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల కంటే ఎక్కువ మంది సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిగా గెలవడానికి అనునిత్యం కృషి చేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీలకు ఇచ్చే 12,000 వాగ్దానంలోనే కొర్రీలు

**- కూలీలందరికీ బేషరతుగా సంవత్సరానికి 12000 రూపాయలు ప్రభుత్వం అందజేయాలి**

**- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్.**

పెద్దమందడి మండల రిపోర్టర్ నవంబర్ 29( నిజం చెపుతాం )రెక్కల కష్టమే ఆస్తిగా చెమట చుక్కలే పెట్టుబడిగా భూమిపై వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తామన్న సంవత్సరానికి 12 వేల రూపాయల పథకమును ఏ షరతులు లేకుండా భేషరతుగా అమలు చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని వాగ్దానం చేసింది కానీ అమలు చేయడంలో సంవత్సరం గడుస్తున్న ఇంకా అనేక కొర్రీలు పెట్టి రెండు దఫాలంటూ మొదటి దఫా 6000 రెండో దఫా 6000 ఇస్తామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటన చేశారు మరల ఇప్పుడు జాబ్ కార్డు ఉన్నవారు వంద రోజులు పని చేస్తేనే అర్హులంటూ, కుంట. రెండు గుంటలు ఉన్న చిన్న రైతులకు రైతు భరోసా ఏమి రాదు యంత్రాలు వచ్చి వ్యవసాయ కూలీల పనులు తగ్గిపోతున్నాయి కేంద్ర ప్రభుత్వం అనేక షరతులతో మహాత్మా గాంధీ ఉపాధి గ్రామీణ పథకాన్ని పనులను తగ్గించుకుంటూ షరతులు పెట్టుకుంటూ కేంద్ర బడ్జెట్ లో నిధులను తగ్గించుకుంటూ వస్తుంది గ్రామీణ ప్రాంతంలో సంపూర్ణంగా పనిని కల్పించడం లేదు పట్టణ ప్రాంతాలకు ఈ పనిని అనుమతి ఇవ్వటం లేదు ఫీల్డ్ అసిస్టెంట్లతోటి సర్వేలు చేయించి కూలీల వడపోత కార్యక్రమాన్ని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ఈ తప్పుడు విధానాలను వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే వాగ్దానం చేసిందో వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12,000 రూపాయలు అధికారంలోకి రాగానే అందజేస్తామని చెప్పారు అందజేస్తామని చెప్పి నేడు కూలీలకు అనేక షరతులు విధిస్తున్నారు ఈ విధానం సరి అయినది కాదని వ్యవసాయ కూలీలందరికీ ప్రభుత్వ పథకం అమలు చేయాలని. కేంద్ర ప్రభుత్వం వందరోజుల పని ప్రకటించినప్పటికీ ఆచరణలో గ్రామాలలో 50. 60 రోజుల కన్నా ఎక్కువ జరగటం లేదు అది కూడా వ్యవసాయ కూలీలు డివైడ్ చేసి పని కల్పించాలని కోరుతూ అప్పుడు పనికిటాయిస్తున్నారు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన ఆధారంగా కాకుండా ప్రతి ఒక్కరికి వ్యవసాయ కార్మికులకు పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం చేసిన వాగ్దానం సంపూర్ణంగా చేయాలని లేనిపక్షంలో కార్మికులు చేసే పోరాటానికి ఉప ముఖ్యమంత్రి



బట్టి విక్రమార్క ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుంది అని అన్నారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్. %దీ=ూ% మాజీ మండల అధ్యక్షుడు సతీష్ శర్మ. సేవియా నాయక్ . వెల్టూరు %దీ=ూ% గ్రామ అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన గార్ల



గార్ల, డిసెంబర్ 29, నిజం న్యూస్:- హరిహరసుతుడైన అయ్యప్ప స్వామి మహా పడిపూజ నగర సంకీర్తన అంగరంగ వైభవంగా శనివారం రాత్రి శ్రీధర్మ శాస్త్ర పీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నగర సంకీర్తన నిర్వహించి స్వామి వారిని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి మెయిన్ బజార్ నెహ్రూ సెంటర్ గార్ల పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 18 మెట్లను ఏర్పాటుచేసి పడిపూజను నిర్వహించి పడిని వెలిగించారు. అయ్యప్ప మాలధార స్వాములు వందలాదిగా హాజరై గ్రామమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అన్నప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంపటి దుర్గారావు స్వామి తో డేటీ విజయరాముడు స్వామి, టీ, కొండల్ రెడ్డి స్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు వెంకటేశ్వర్లు స్వామి వీరబత్తిని రాముస్వామి రమేష్ స్వామి రవీందర్ స్వామి అరుణ్ స్వామి బిక్షపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజబహుదూర్ వెంకట్ రామిరెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థుల సమ్మేళం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 (నిజం చెపుతాం)వెంకట్ రామిరెడ్డి వసతి గృహం కాదు..ఒక విశ్వవిద్యాలయం.మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.రాజబహుదూర్ వెంకట్ రామిరెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థులు సమ్మేళం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ (అబిడ్స్)నందు జరిగింది.ఇట్టి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ముందు చూపుతో ఆనాడే మహిళా విద్యార్థుల కోసం వసతి గృహం(ఉమెన్స్ హాస్టల్) ఏర్పాటు చేసి అన్ని రంగాలలో మహిళలు




రాణించాలని వారి అభివృద్ధి కోసం కృషి చేశారని,106 సంవత్సరాల క్రితం ఈ దేశాభివృద్ధినీ కొత్తపుంతలు తొక్కించాలని ముందుచూపుతో ఆలోచన చేసి మెరికల లాంటి విద్యార్థులను తయారు చేసి దేశానికి అందించిన చరిత్ర రెడ్డి హాస్టల్ కు వుందని దానికి ఆద్యుడు వెంకట్ రామిరెడ్డి అని కొనియాడారు.నేడు వస్తున్న నూతన సాంకేతిక సంస్థలతో పోటీపడి ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయ విధానాన్ని అందించి రాబోవు తరాల కోసం ఈ సంస్థ తోడ్పడాలని కాంక్షించారు.రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ఒక సామాజిక వర్గాన్ని ప్రోత్సించకుండా ప్రతిభ ఉన్న ఇతర సాజిక విద్యార్థులను ప్రోత్సహించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.

# మేఘున్న అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం

రేవల్లి మండల రిపోర్టర్ 29 (నిజం చెబుతాం) రేవల్లి మండలం గ్రామం గడిగోపుల నిరంజనమ్మ భర్త ఎల్లయ్య 55 సంవత్సరాలు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డి కి విషయం చెప్పగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



అభయహస్తం ద్వారా చనిపోయిన నిరంజనమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలొ సుధాకర్ యాదవ్, చందు, రాజయ్య, వెంకటయ్య, మల్లేష్, సైదులు, కృష్ణయ్య బాబు, బాలస్వామి జనర్దన్ రెడ్డి, మల్లేష్, రాముడు, బాలస్వామి, బాబు, కృష్ణయ్య గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్‌ను ఆదరిస్తున్న ప్రజానీకం

**- సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక సృష్టికర్త**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 (నిజం చెపుతాం)అఖిలపక్ష ఐక్యవేదిక రూపొందించిన వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ ను కార్మిక, ఉద్యోగ, మరియు వివిధ రంగాల వారు పలుదాఫాలుగా ఆవిష్కరిస్తున్నారు. ఈ ఆవిష్కరణ పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా చూసిన వెంటనే మాకు కావాలంటూ పిలిపించుకున్న వివిధ పాఠశాల అధ్యాపకులు క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ, వారు తెలిపిన విషయాలు.విద్యార్థులకు తమ పిల్లలకు చెప్పడానికి చరిత్ర ఒకటి ఉండాలి దాంట్లో అగ్ర భాగం ఈ ఐక్యవేదిక రూపొందించిన ముఖచిత్ర క్యాలెండర్లో ఉందని దీని ద్వారా విద్యార్థులకు చక్కటి అవగాహన ఏర్పడుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, ఉపాధ్యాయులు,కార్మిక సంఘాలు, డాక్టర్లు,వాకింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# త్వరలో వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి...

**- పలు శంకుస్థాపనలు,అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చ**

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభాలు, శంకుస్థాపనలపై త్వరలోనే వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన అంశాలతో పాటు, విద్య వైద్యం వ్యవసాయం సాగునీరు లాంటి తదితల అంశాలపై కీలకంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రత్యేక భేటిలో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొని పార్లమెంటు పరిధిలో నిర్వహించనున్న ఉద్యోగ మేళా, రుణమేళకు సంబంధించిన అంశాలపై చర్చించారని ఎమ్మెల్యే



తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి వచ్చే తేదీని త్వరలోనే ప్రకటించనున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

# ఖాతాల్లోకి నగదు వేగంగా పడేలా చర్యలు



**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 (నిజం చెపుతాం)ఆదివారం పెబ్బేరు, శ్రీరంగాపురం,పుల్గర్ చర్ల గ్రామాల్లో ఐ.కే.పి,సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు.ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని,తేమ,తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు.సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# రాయలసీమ బలిజ సంఘం నూతన ఆంగ్ల క్యాలెండర్ ఆవిష్కరణ

నిజం చెబుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర డిసెంబర్ 29: ఆదివారం ఉదయం అనంతపురం శ్రీనివాస్ నగర్ నందు రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ కళ్యాణ మండపం నందు 29-12-24 ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు 2025 క్యాలెండర్ రాయలసీమ బలిజ మహా సంఘం కార్యవర్గ సభ్యులు మరియు అధ్యక్షులు శ్రీ తొండపునాటి శంకరయ్య ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మరియు బలిజ కులస్తులు భారీగా పాల్గొన్నారు.



# మహిళపై దాడి



**- కాకినాడ: కాకినాడ రూరల్ సర్పవరంలో వివాహితపై దాడి చేసిన భర్త , అత్త, బావ, బంధువులు...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో 29 :-కాకినాడ ఏటిమోగకు చెందిన శీలం పుష్ప శీలం సురేష్ ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సురేష్ తల్లిదండ్రులు మేనకోడలని ఇచ్చి పెళ్లి చేయాలనే ఉద్దేశ్యం తో ఈ పెళ్లి ఇష్టం లేకపోవడంతో కట్నం కోసం వేధింపులకు గురి చేశారు. వాళ్లు పెట్టే బాధలు భరించలేక ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడంతో జిజిహెచ్ లో చికిత్స పొందింది. తర్వాత ఆమెను కొట్టి బయటకు గెంటేస్తే మహిళా పోలీస్టేషన్ లో పిర్యాదు చేసింది కౌన్సెలింగ్ అనంతరం కేసు నమోదు చేశారు. తర్వాత అత్తింటి వారు కాపరానికి రమ్మని నోటీసు పంపారని వారిపై నమ్మకంతో 29/12-24న అత్తారింటికి వెళ్లింది.. దీంతో వాళ్లు ఆమెను చున్నీతో పీక బిగిస్తుండగా చుట్టు పక్కలవారు కాపాడారని ఆమె తెలిపింది.. ఆమె మెడలో చైను కూడా లాగేసారని ఆమె తల్లిపై కూడా దాడి చేశారు.

# ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి...



కాకినాడ జిల్లా కాత్రావులపల్లి నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 29:-జగ్గంపేట సెంటర్ కాత్రావులపల్లి ఆటో స్టాండ్ మొత్తం 110 మంది ఆటో ఓనర్ కమ్ డ్రైవర్స్ సభ్యులకు పోలీస్ నెంబర్ స్టిక్కర్లను ఇవ్వడం జరిగింది.వారికి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలను దింపే ఆటోలు పరిమితికి మించి ఎక్కించుకోరాదని, హైవే లో ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైవే రోడ్ లోని ప్రవేశిస్తున్న అప్పుడు ఆగి అటు ఇటు చూసుకోవాలని, ప్రతి డ్రైవరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని , ప్రతీ ఆటో ఇన్స్యూరెన్స్ లైవ్ లో వుండేలా చూసే బాధ్యత యూనియన్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఆటోలలో తోటి మహిళా ప్రయాణికులు లాగా ప్రయాణిస్తూ బ్యాగుల దొంగతనాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణికులను అప్రమత్తం చేయాలని ఎవరైనా సరే దారి మధ్యలో దిగిపోతా నంటే ఏమాత్రం అనుమానం ఉన్న వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సెంటర్ కాత్రావులపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ,సెక్రటరీ మరియు యూనియన్ సభ్యులు జగ్గంపేట రఘునందన్ రావు , సీఐ వైఆర్కె పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు చెప్పమంటారు యువరానర్

## - గ్రీవెన్స్ ఏదైనా నోఎంట్రీ అంటున్న కార్పోరేషన్ ..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 29:-ప్రతిష్ఠాత్మకకాకినాడ కుళాయిచెరువు ఉద్యానం (వివేకానంద పార్కు) తూర్పు వైపు గేటు మూసేసి మూడేళ్ల వుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు పార్కు గేటు ప్రవేశం కల్పించాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నప్పటికీ గ్రీవెన్స్ అర్జీలను ఒకే ఫార్ములా తరహాలో బుట్టదాఖలు చేస్తున్నారు తప్ప ప్రజా ప్రయోజనాలకు తావు కల్పించే నిర్ణయాలను పై ఉన్నత అధికారుల నుండి తీసుకునే ప్రయత్నం నగర పాలక సంస్థ చేయడం లేదు. స్మార్ట్ సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేయడం వలన ఉద్యానం తూర్పు వైపు గేటు వద్ద గేటు తీయడం లేదన్న సమాధానంతో గేటు తెరవాలన్న ప్రజా అభ్యర్థనలను తిరస్క రిస్తున్నారు. పార్కుకి తూర్పు ఉత్తర దక్షిణ దిక్కుల్లో పార్కింగ్ ఏర్పాటు లేకుండా నిర్వహణ చేస్తున్నారు. వాహనాలు రోడ్ల మీద సైకిల్ ట్రాక్ మీద నిలుస్తున్నాయి. సైకిల్ ట్రాక్ వినియోగం లేకపోవడం వలన పార్కుకి ఆనుకుని వున్న ప్లాట్ ఫారాలను పాదచారులు వినియోగించడం లేదు. సైకిల్ ట్రాక్ మీద వాకింగ్ చేయడం పరిపాటి అయింది. గేదెలు ఆవులు విశ్రమిస్తున్నాయి. అసాంఘిక శక్తులు బాతాఖానీల కోసం వినియోగించుకుం టున్నారు. ఇంత జరుగుతున్నా కాకినాడ కార్పోరేషన్ అధికారు లు తమ కేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పిఠాపురం జాతీయ రోడ్ లో ఎస్ పి కార్యాలయం వున్న మాధవనగర్ జంక్షన్ నుండి అల్లూరి సీతారామ రాజు విగ్రహం జంక్షన్ వరకు వున్న సైకిల్ ట్రాక్ యధావిధిగా కొనసాగిస్తూ రోడ్డు పై నట్టు బోల్టులతో బిగించిన ప్లాస్టిక్ గొట్టాలు తొలగించిన తీరుగా వివేకానంద పార్కు వద్ద ఏర్పాట్లు చేయాలని పార్కింగ్ ప్రదేశాలు కల్పించాలని తూర్పు గేటు ప్రవేశం చేపట్టాలని ప్రజలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి. రాష్ట్ర సి ఎం గ్రీవెన్స్ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నుండి పరిష్కారం చేయాలని ప్రజలు ప్రజాసంఘాలు చేసిన అర్జీలకు ఉన్నతాధికారుల నుండి పరిష్కారం అందించ కుండా లేదు!! కాదు!! కుదరదు!! అన్నట్టుగా సైకిల్ ట్రాక్ వుంది పార్కింగ్ లేదు ప్రవేశం ఇవ్వలేము అన్న మూడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఈ తీరు మంచి విధానం కాదని పౌర సంక్షేమ సంఘం వ్యతిరేకిస్తున్నది. సి ఎం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు దాఖలు చేసిన అర్జీపై పరిష్కార చర్యలకు కార్పోరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ పోలీస్ ఉన్నతాధికారి జిల్లాఎస్ పి ల దృష్టికి తీసుకువెళ్ళే ప్రాతిపదిక లేకుండా ఏకపక్షంగా ట్రాఫిక్ సి ఐ తో తూతూ మంత్రంగా మమ అనిపించి కార్పోరేషన్ డిఇఇ లక్ష్మీనారాయణ గ్రీవెన్స్ సమాధానం కాపీని అర్జీదారునికి ఇవ్వకుండా.. తిరస్కరిం చానని సి ఎం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు నియంతృత్వ నివేదిక ఇవ్వడం దురదృష్టకరంగా వుందన్నారు. ఇదే విషయాన్ని సి ఎం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నుండి (92469 14109) శనివారం తనకు ఫోన్ ద్వారా వివరణ కోరగా పరిష్కారం చూపని అర్జీ సమాధానం పై తన అభ్యంతరాలు తెలిపే అవకాశం ఇవ్వకుండా తప్పుడు నివేదిక ఇచ్చారని పిర్యాదు చేయగా వాయిస్ రికార్డు పిర్యాదు స్వీకరిస్తూ ఈసారి ఇదే అర్జీని



పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ పేషీకి పంపుతున్నామని వారు పేర్కొన్న విషయాన్ని రమణ రాజు వెల్లడించారు. గతంలో రెండు దఫాలుగా పరిష్కారం లేని తంతు నడిచిందని మూడవ సారి అయినా ప్రత్యేక అధికారి కలెక్టర్ జిల్లా ఎస్ పి జోక్యంతో పరిష్కారం చేయాలని కోరారు. కార్పోరేషన్ అధికారుల అసంబద్ధ తీరుకు సోమవారం నాడు నిరసన దీక్ష వహిస్తానని పాత్రికేయులకు పత్రికలకు తెలియజేసారు. సంక్రాంతి సందర్భంగా పార్కు తూర్పు గేటు తెరిచే ప్రణాళిక అమలు చేయించాలని డిమాండ్ చేశారు.

# బిక్కవోలు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిమెట్ల దుర్గారెడ్డి



## - పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిసెంబర్ 29 తూర్పుగోదావరి జిల్లాబిక్కవోలు మండలంలోశాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి ఎ. పి. ఆర్.చౌదరి ఆధ్వర్యంలో బిక్కవోలు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్ష, ప్రతినిధి ఎన్నికలను నిర్వహించారు మండల బిజెపి సంస్థగత ఎన్నికలలో గుడిమెట్ల దుర్గారెడ్డిని బిక్కవోలు మండల భారతీయజనతాపార్టీ అధ్యక్షులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.శాసనసభ్యులు మాట్లాడుతూ ఇంతకు ముందు మాట్లాడిన వారు చెప్పినట్టు మన రాష్ట్రంలోఒకే నియోజవర్గంలో ఎంపీ ఎమ్మెల్యే బిజెపి నుండి గెలుపొందినవారు ప్రాతినిధ్యంవహించడం మాన నియోజకవర్గంలోనే జరిగిందని దానిద్వారానేఅభివృద్ధి,మౌలికవసతులుకల్పనవేగవంతంగాజరిగేందకు అవకాశం మెండుగా ఉందన్నారు అదేవిధంగా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని చెప్పారు మన నియోజకవర్గంలో కూటమి అంటే కూటమిలాగే ఎటువంటి సమస్యలులేకుండా ఒక పార్టీకి మరొక పార్టీ ప్రతి విషయంలోని సపోర్ట్ చేసుకుంటూ ముందుకు వెళుతుందని బిజెపి బలోపేతానికి తెలుగుదేశంమరియు జన సైనికులు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రతి విషయంలోనూ మూడు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు సమన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దుర్గారెడ్డిని ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి ఏపీ ఎ. పి. ఆర్ చౌదరి,అనపర్తి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ శివరామకృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు పడాల వెంకటరామారెడ్డి (రాము)బిక్కవోలు మండలం బిజెపి నాయకులు, కార్యకర్తలు సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.2.69 లక్షలు ఆర్థిక సహాయం అందజేత

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం,డిసెంబర్ 29 :చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. నిజం న్యూస్...రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి (సీఎం రిలీఫ్ ఫండ్)రూ. 2.69 లక్షలు చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం రామచంద్రపురంలో చెక్కులు పంపిణీ చేశారు.



రామచంద్రపురం నియోజవర్గంలోని వెలంపాలెం కు చెందిన పురంశెట్టి భీమేశ్వరరావుకు రూ. 1,40,384/-లు రామచంద్రపురంలోని గంగుమల్ల వారి వీధికి చెందిన వడిసిలేటి వీర వెంకట సత్య సాయి చైతన్యకు రూ. 88,850/-లు, ద్రాక్షారామ కు చెందిన సాక్షి వెంకట పద్మావతి కు రూ. 40 వేలు చెక్కును మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయంతో త్వరగా కోలుకోవాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆరోగ్యం మెరుగు కోసం ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,నిధులు మంజూరుకు సహకరించిన రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ అధిక ప్రాధాన్యత - లయన్స్ గవర్నర్ ఈశ్వర్ కుమార్..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 29 :సామాజిక సేవలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ అధిక ప్రాధాన్యత నిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ గవర్నర్ ఈవివి ఈశ్వర్ కుమార్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఈశ్వర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలి కారణంగా పలువురు మధుమేహ వ్యాధికి గురవుతున్నారని అన్నారు. సుమారు 30 శాతం మందికి మధుమేహం ఉన్నా గుర్తించడం లేదని అన్నారు. సకాలంలో గుర్తిస్తే వైద్యుల సూచన మేరకు మందులు వాడడం , శారీరక వ్యాయామం చేయడం వంటి చర్యల వల్ల ఆ వ్యాధిని అదుపు చేసే అవకాశం ఉంటుందన్నారు. మధుమేహ వ్యాధిని సకాలంలో గుర్తించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు .అందులో భాగంగా లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈశ్వర్ కుమార్ తెలిపారు. వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కోర్ డెంటల్ కేర్ దంత పరీక్షలు, మోహన్ డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు



నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఈశ్వర్ కుమార్ దంపతులను సత్కరించారు క్లబ్ అధ్యక్షురాలు ఎం వి ఎస్ ఎల్ ప్రసూన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్మన్ లయన్ పద్మ తులసి, క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, కోశాధికారి శ్రీవాణి, సభ్యులు ఎం వి కె



రమాసుందరి, మీనాక్షి, సిహెచ్ విజయలక్ష్మి, ముత్తా రాజ్యలక్ష్మి, నిమ్మకాయల వెంకటేశ్వరరావు , ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు .

# గడప లోపలే మతం - గడప దాటితే భారతీయులం

## - నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ సిపిఎం కరపత్రం ఆవిష్కరణ

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 29: గడప లోపలే మతం - గడప దాటితే భారతీయులం అంటూ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన కరపత్రాన్ని ఆదివారం ఉదయం కచేరిపేట వెంకటేశ్వరకాలనీ కూడలిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబిరాణి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని తెలిపారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ తదితర ఏ మతాన్ని అనుసరించినా మనమంతా భారతీయులమే అన్నారు. దేశ సమైక్యత సమగ్రత, మతసామరస్యం వర్ధిల్లాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ నిలబడాలన్నారు. మతోన్మాదుల ఆగడాలకు అవకాశం ఇవ్వరాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలంతా రాజ్యాంగ హక్కుల రక్షణ కొరకు నిలబడాలన్నారు.సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం వెల్లి విరిసేలా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామన్నారు. దేశ సంపదను



కార్పొరేట్ లకు దోచిపెడుతున్న పాలకులు ప్రజలు ప్రశ్నించకుండా మతం, ఆరాధన, విశ్వాసాలను చర్చనీయాంశం చేస్తారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మనమంతా భారతీయులమే అనే భావానికి వన్నె తేవాలన్నారు. సిపిఎం కార్యక్రమాన్ని నగర ప్రజలు ఆదరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, దుంపల ప్రసాద్, కె. నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణ లతో పాటు చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, లోవ, కుమారి, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు...

# గ్రామమంతా గోవిందనామమయం

## - ఆరవ రోజు కల్పవృక్ష వాహనంపై శ్రీకృష్ణుని అవతారంలో శ్రీనివాసుడు దర్శనం

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి డిసెంబర్ 29బిక్కవోలు మండలం బలభద్రపురం లో తూర్పు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి రోజురోజుకు భక్తుల తాకిడి మరింత ఎక్కువవుతుంది గ్రామమంతా గోవింద నామాజపంతో మారుమోగుతుంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి ప్రతీ కార్యక్రమంలోను పాల్గొంటున్నారు శనివారం నాడు శ్రీనివాసుని కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా అర్చకులు భక్తుల సమక్షంలో వైభవంగానిర్వహించారు కనుల పండుగగా జరిగిన కళ్యాణోత్సవాన్ని చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.నాలుగవ రోజు హనుమంత వాహనంపై, ఐదవరోజు అశ్వవాహనంపై ఆరవ రోజైన ఆదివారం నాడు కల్పవృక్ష వాహనంపై శ్రీకృష్ణుని అవతారంలో ఆ దేవదేవుడు



ఆలయ మాఢ వీధుల్లో భక్తుల దర్శనార్థం సంచరించాడు ఈ ఉత్సవాలను భక్తులందరూ భక్తి శ్రద్ధలతో గోవింద నామాలు స్మరిస్తూ వీక్షించారు

# కాకినాడలో తేదీ. 30 న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 29:- ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో 30 వ తేదీ, సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# ఇటీవల మన సామర్లకోట మండలంలోని వేట్లపాలెం గ్రామములో సంభవించిన పరిణామాలు మీకందరికీ తెలిసినవే...

కాకినాడ జిల్లా వేట్లపాలెం నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 29 ఒకే కులమునకు (షెడ్యూల్డ్) చెందిన ఒక వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అదే కులమునకు చెందిన వేరే వర్గం వారు అమానుషముగా దాడిచేయడంతో ఈ నెల 15 న మరణించిన నేపథ్యం లో ఇప్పటికీ వేట్లపాలెం గ్రామములో వాతావరణం గుంభనంగా, గంభీరంగా ఉండడంతో రెగ్యులర్ పోలీస్ పికెట్ ఏర్పాటు కొనసాగుతున్నది. ఈ రోజు ఉదయం పెద్దాపురం డీస్పీ శ్రీహరి రాజు మరియు కాకినాడ ఆర్ డి ఓ శ్రీ మల్లిబాబు కలసి పోలీసు మరియు రెవెన్యూ సిబ్బందితో కలసి కవాతు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో స్థానిక ఎస్ హెచ్ ఓ కృష్ణ భగవాన్ , తహశీల్దార్ చంద్రశేఖర రెడ్డి తో పాటు, సామర్లకోట పోలీసు సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్, వేట్లపాలెం మరియు సామర్లకోట గ్రామాల వీఆర్వో లు, వీఆర్ఏ లు పాల్గొన్నారు. వేట్లపాలెం గ్రామము లోని స్థానిక ఎస్సీ పేటలో గల ఇరువర్గాలకు చెందిన నివాస ప్రాంతాలలో పర్యటించి ఇరు వర్గాల ప్రజలతోనూ మమేకమై మాట్లాడుట జరిగింది.జరిగిపోయిన సంఘటన దురదృష్టకరమనీ, సంబంధితులు అందరిపై కేసులు పెట్టడం జరిగిందనీ, చట్టప్రకారం చర్యలు తప్పక తీసుకుంటారనీ చెప్పడం జరిగింది. అదే సమయంలో నెమ్మదిగా ఆవేశకావేశాలు తగ్గుంచుకొని జన జీవనము సాధారణస్థితికి రావాల్సిన అవసరముందనీ చెప్పడం జరిగింది. పెద్దాపురం డీస్పీ శ్రీహరి రాజు చాలా వరకూ నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని మిగిలిన వారిని కూడా అరెస్ట్ చేయడం జరుగుతుందనీ చెప్పారు.



# రోడ్లను ధ్వంసం చేస్తున్న దమ్ము చక్రాల ట్రాక్టర్లు..

**- దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్డుపై తిరిగితే ఉపేక్షించేది లేదు..**

**- ఎస్ఐ రాజేందర్..**








కరకగూడెం, డిసెంబర్ 29(నిజం న్యూస్): రోడ్లపై యదేచ్ఛగా దమ్ము చక్రాల ట్రాక్టర్లు తిరుగుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్న పట్టించుకునే వారే లేకుండా ఆదివాసి గ్రామాలలో ఎన్నో ఏళ్లగా నిరీక్షణ పడితే తప్ప రోడ్ల నిర్మాణం అలాంటి రోడ్లను దమ్ము చక్రాలతో ఏదేచ్ఛగా పాటలు పెట్టుకుని 20 30 స్పీడుతొ దమ్ము చక్రాలు పొలాలలో కంటే రోడ్ల మీదనే ఎక్కువ తిరుగుతున్నాయి అయినా పంచాయతీ అధికారులు ఉన్నతాధికారులు పట్టించుకునే పరిస్థితి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రోడ్లమీద తిరిగే దమ్ము చక్రాల వాహనాలను కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరుకుంటున్నారు. కరకగూడెం మండల కేంద్రంలో కరకగూడెం నుంచి చిరుమళ్ల, రాయనపేట, కరకగూడెం, బట్టుపల్లి, వెంకటాపురం, తాటిగూడెం గ్రామాలకు దమ్ము చక్రాల ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దమ్ము చక్రాలతో రోడ్లమీద నడపడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని స్థానికులు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దమ్ము చక్రాల వాహనదారుల పై కేసులు నమోదు చేస్తామని గ్రామస్తులు కోరుతున్నారు. దమ్ము చక్రాల వాహనదారులు రోడ్లమీద తిరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని కరకగూడెం ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. దమ్ము చక్రాలకు పట్టా ఎక్కించి రోడ్లపై నడపాలని సూచించారు. దమ్ము చక్రాలు పూర్తి పట్టా లేకుండా రోడ్లపై నడిస్తే రోడ్లు దెబ్బతిని ప్రమాదాలు సైతం జరిగా అవకాశం ఉందన్నారు. కావున రైతులు ట్రాక్టర్ యజమానులు పూర్తి పట్టాతో వాహనాలను నడపాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# ఎమ్మెల్యే పార్థసారథి ఆశయాలకు అడ్డుపడుతున్న ఆదోని వైఎస్సార్ పార్టీ:కౌన్సిల్ వెల్లాల లలితమ్మ



ఆదోని డిసెంబర్28 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) నియోజకవర్గ అభివృద్ధికోసం నిరంతరం కష్టపడి పనిచేస్తుంటే ఎమ్మెల్యే పార్థసారథి పనిచేస్తుంటే వైఎస్సార్ పార్టీ కౌన్సిల్ మాది ఉంది మేము తలుచుకుంటేనే అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ పార్టీ వైస్ చైర్మన్ మరియు వైసిపి కౌన్సిలర్లు పదేపదే చెబుతున్నారు.అలాంటప్పుడు నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బిజెపి అనుబంధ సభ్యులు ఉన్నటువంటి వార్డుల్లో పనులను వాయిదా వేయడం ఆదోని అభివృద్ధికి సహకరించడం అవుతుందా అని బిజెపి కౌన్సిలర్లు లలితమ్మ,ఎవి సురేష్ ప్రశ్నించారు.ఆదోని మున్సిపాలిటీ 42వార్డులలో అభివృద్ధి జరిగితేనే అభివృద్ధి జరిగినట్టు అవుతుంది గాని కేవలం వైఎస్సార్ పార్టీ కౌన్సిలర్లు ఉన్న వార్డులు మాత్రమే అభివృద్ధి చెందితే మున్సిపాలిటీ అభివృద్ధి చెందినట్టు అవుతుందా అని లలితమ్మ ప్రశ్నించారు.గత ప్రభుత్వము లో మాట్లాడే స్వేచ్ఛ లేకపోయింది.ఇప్పుడు ఆదోని ఎమ్మెల్యే గా డాక్టర్ పివి పార్థసారథి ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత అందిరికీ మాట్లాడే స్వతంత్రం వచ్చిందని మున్సిపల్ వైస్ చైర్మన్ నరశింహులు నోటికి ఏదొస్తే అది మాట్లాడుతూ ఎమ్మెల్యేను విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని లలితమ్మ ఎద్దేవా చేశారు.ఆదోని వైఎస్సార్ పార్టీ కౌన్సిల్ సభ్యులందరూ విజ్ఞతతో ఆలోచించి ఆదోని అభివృద్ధికి ఎమ్మెల్యే పార్థసారథికి సహకరించాలని లలితమ్మ విజ్ఞప్తి చేశారు.కేవలం బిజెపి కౌన్సిలర్లుగా ఉండడం మేము చేసిన తప్పా అని లలితమ్మ ప్రశ్నించారు.

# యాదవ హక్కులను సాధించుకోవడమే లక్ష్యం

జగిత్యాల జిల్లా డిసెంబర్ 29(నిజం చెపుతా%శీ%) జనాభా దామాషా ప్రకారం జగిత్యాల జిల్లాలో యాదవులకు దక్కాల్సిన హక్కులను సాదించుకోవడమే లక్ష్యం అని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ,జిల్లా ముఖ్య సలహాదారులు కొలుముల రమణ యాదవ్ ,చేరుపూరి సుభాష్ యాదవ్,రెబ్బాస్ మల్లన్నయాదవ్,బనకా శంకర్ యాదవ్,చల్ల లక్ష్మణ్ యాదవ్ , అన్నారు.. బీర్ పూర్ మండలం మంగెల గ్రామంలో యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు..యాదవ హక్కుల సాధన, ఐక్యత సభ్యత్వ నమోదు సంఘ బలోపేతం గురించి చర్చించారు..ఈ సందర్భంగా గనవేని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మన యాదవులల్ల అందరి కోసం ఒక్కరం ఒక్కరి కోసం అందరూ అనే నినాదంతో జిల్లాలో ముందుకు సాగుదామని అన్నారు.అనంతరం సంఘ సభ్యులు మొత్తం 61 మంది సభ్యత్వం తీసుకోగా జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన అధ్యక్షుడు మల్లేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ మండల ఇంచార్జి నరిగే తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ సుంచు నరేందర్ యాదవ్, సాయనవేణి మల్లేశం యాదవ్, రాజన్న యాదవ్ బానక రాజమల్లు యాదవ్,సతీష్ యాదవ్,భూష పెద్ద భీమన్నా యాదవ్,రాజన్న యాదవ్, బాలయ్య యాదవ్, సత్తన్న యాదవ్,కొలుముల మల్లేశం యాదవ్, ఒరిసే సుధాకర్ యాదవ్, గంగి అశోక్ యాదవ్ ఉప్పరి పోసవ్వ యాదవ్, గంగి సుమలత యాదవ్,సుంచు వరుణ్ యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నారపోగు వెంకటేశ్వర్లకు బీపీ నాయక్ ఘన నివాళి



బోనకల్, డిసెంబర్ 29. నిజం చెపుతాం: స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నారపోగు వెంకటేశ్వర్లు కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. శనివారం రాత్రి నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలుసుకొని, వారి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నివాళులర్పించిన వారిలో బీపీ నాయక్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, గాలి రాముడు, అరుణ్, గుగులోత్ వేణు,భూక్యా రమేష్ నాయక్, సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, టిడిపి యువ నాయకులు గుగులోత్ కిషోర్, ఎమ్మార్పీఎస్ బాధ్యులు అశోక్, మంద నాగరాజు తదితర నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

మంచిర్యాల జిల్లా (నిజం చెబుతాం) డిసెంబర్ 29 అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉంటా– నిరుద్యోగ రూపాకల్పనలో ముందుటా..– మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లాస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రెజెంటివ్స్,మైన్స్ లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్ , ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్ లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందని..ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని.. యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు .. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత తో కూడిన (మినిమం పే స్కేల్) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని.. ఉట్నూర్ లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి ఎస్ ఎస్ ఏ – ఐ టి డి ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు... కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కస్తూర్బా టీచర్లు సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా ఏదైనా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంథాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తారని అన్నార ఎస్ ఎస్ ఏ – ఐ టి డి ఏ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్ మరియు ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.. వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.. రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..





# వెల్గటూర్ లో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం

**- ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తా...**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**



వెల్గటూర్ డిసెంబర్ 29(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ .కుమార్ ని కలిసి, మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయానికి స్థలాన్ని చూపించి, ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా వెంటనే స్పందించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ నిర్మాణానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు, రెండు రోజుల్లో వచ్చి భూమి పూజ చేస్తానని స్వాములకు హామీ ఇచ్చారు, అదేవిధంగా శబరి యాత్రకు ఆర్టీసీ ద్వారా వెళ్లే స్వాములకు తమిళనాడు బోర్డర్ టాక్స్ మాఫీ కోసం రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ తో మాట్లాడగా, మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా స్వాములు ప్రభుత్వ విప్ ని శాలువతో సత్కరించి, స్వామి వారి ఫోటో అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం డిసెంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్) ఎల్లారెడ్డి నియోజకవర్గం ఆర్యవైశ్య బంధుమిత్ర ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన బీజేపీ రాష్ట్ర నాయకుల డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి గారులిబీజేపీ రాష్ట్ర నాయకులు డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి గారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఆర్యవైశ్యులది ప్రధాన పాత్ర పోషిస్తారని వారు తెలియజేశారుఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి బిజెపి రాష్ట్ర నాయకులు డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి గారు 20 లక్షలు లేదా 20 లక్షల విలువ చేసే భూమిని అందజేస్తానని వారు తెలియజేశారుఎల్లారెడ్డి నియోజకవర్గ ఆర్యవైశ్య బంధుమిత్రుల ఆత్మీయ సమేళనం తాడ్వాయి మండలం అబ్దుల్లానగర్ లో డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి గారి అతిథి గృహంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమ్మేలా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు గౌరవనీయులైన డాఎం పైడి ఎల్లారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఆర్యవైశ్యులది కీలక పాత్ర పోషిస్తున్నారు అని సమాజం పట్ల ఆర్యవైశ్యులు బాధ్యతగా వ్యవహరిస్తారని , అలాగే సమాజంలో ఉండే నిరుపేద ప్రజలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, నాగభూషణం గుప్తా సుదర్శన్ గుప్తా రాములు గుప్తా , లింగం గుప్తా , గంగాసరన్ గుప్తా రాజు గుప్తా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది



# బుగ్గారం మండల ఎం ఆర్ పి ఎస్ అధికార ప్రతినిధి గా గజ్జెల విజయ్



డిసెంబర్ 29 బుగ్గారం (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ఎం ఆర్ పి ఎస్ అధికార ప్రతినిధిగా సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల విజయ్ ని నియమించడం జరిగిందినియామక పత్రాన్ని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుమ్మల గంగారాం అందజేశారుమాదిగల ఏ బి సి డి ల వర్గీకరణ లో భాగంగా ఫిబ్రవరి 3 న జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమని గ్రామ స్థాయి మండల స్థాయి కమిటీలను వేసి జరగబోయే కార్యక్రమని విజయవంతం చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అరికిల్ల సతీష్. దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పరిపెల్లి రాజ్య మల్లయ్య ఎం ఆర్ పి ఎస్ ధర్మపురి అధ్యక్షుడు కట్ల లక్ష్మణ్ బర్గల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 29 కన్హా శాంతి వనంను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఇలాంటి స్కిల్స్ ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను శాంతి వనం నిర్వాహకులు సీఎం కు వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను సీఎం సందర్శించారు. అనంతరం మెడిటేషన్ సెంటర్ వద్ద మొక్కను నాటి మెడిటేషన్ హాల్ ను సందర్శించారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల నియామకం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం డిసెంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్) బాన్స్ వాడ మండలం లో తాడ్కోల్ గ్రామంలో నూతనగా బూత్ కామిటి సభ్యులను బూతు నంబర్ 247 గాండ్ల సుధాకర్ 248 కొరబోయిన అరుణ్ 246 ఎంగాలి బాలకృష్ణ అందరూ కలసీ ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది కొత్తగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు పోతులబొగుడ శ్రీనివాస్ రెడ్డి బొప్పిడి మోహన్ రెడ్డి సామల నాగరాజ్, రాజిరెడ్డి,బోయిని సాయలు, బిరప్ప, కోటగిరి. సాయిలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ పోటీలు పోస్టర్ ఆవిష్కరణ




శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 ( నిజం చెపుతాం ) : - ఏ ఐ ఎఫ్ డి ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కమిటి ఆధ్వర్యంలో జనవరి 6,7 తేదీలలో ఉదయం: 8 గం నుండి సాయత్రం 6 గం ల తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ గ్రేటర్ కమిటి ఆధ్వర్యంలో కా శ్రీకాంత్, కా అరుణ్ నయత్వలో రాష్ట్ర అధ్యక్షులు కా పల్లె మురళి చేతులమీద పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. 6,7, తేదీలలో పీజేఆర్ స్టేడియం లో జరిగే ఆటలపోటీలను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టిఫిన్ చేస్తుండగా ప్రత్యక్షమైనా తాటాకు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మదినగూడ లో ప్రణం ఆస్పటల్ పక్కన బాబాయ్ హెూటల్ లో ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేస్తుండగా తాటాకు ప్రత్యక్షమైంది వినియోగదారులు మళ్లీ సొంటి పొరపాటు జరగదని కోడి ఆడారు. బయట తినడం మంచిది కాదు అని నిపుణులు మండిపడుతున్నారు. చెబుతున్న కొందరు వినట్లేదు. డబ్బులు ఇచ్చి రోగాన్ని కొనుక్కున్నట్టు ఉందని నిపుణులు వినియోగదారులు. ఎంతో పేరు ఉన్న హెూటల్స్ లో ఇలా హావడం కొత్త ఏం కాదు బిర్యానీ లో సాంబార్ లో ఎక్కడ అంటే హక్కడేయ్ ప్రత్యక్షమవుతున్నాయి అని ప్రజలు చెప్పుకొచ్చారు. బయట జంక్ ఫుడ్ ని నాసిరికమైన ఫుడ్స్ ని బ్యాన్ చేయాలని పెద్దలు కొడుతున్నారు.

# చెలరేగిపోతున్న మట్టి దందా

- ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి




కోదాడ, డిసెంబరు 29(నిజం చెపుతాం)అక్రమంగా మట్టి తరలింపు కోదాడ మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. మండల పరిధిలోని కూచిపూడి గ్రామ శివారు సర్వే నంబర్ 542,543,544,545,546,547,548 గల సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ వ్యవహారం అనునిత్యం కొనసాగుతూనే ఉంది.మైనింగ్ శాఖ ,రెవెన్యూ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు.సొంత పట్టాకలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.కాని వాటిని బేఖాతరు చేస్తూ అలవాటు పడిన కొంతమంది వ్యాపారస్తులు యదేచ్ఛగా గుట్టల మట్టిని కోదాడ పట్టణం లోని వెంచర్లకు ,ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కోదాడ మండలంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా లోలోన మాత్రం అధికార పార్టీ నాయకుల అండ తో యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్ది మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.పది రోజుల నుండి రాత్రి అయితే చాలు వందల టిప్పర్ల మట్టి అక్రమ రవాణా చేస్తూ,పై పొలాలకు వెళ్లే రోడ్డును ఆక్రమించి యదేచ్ఛగా గుట్టల మట్టి అక్రమ రవాణాపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇలాంటి అక్రమ మట్టి దందా పై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని, లేకపోతే గుట్టలు కనుమరుగు అయ్యే పరిస్థితి ఉంటుందని పలువురు గ్రామస్తులు అంటున్నారు.అంతేకాదు అక్రమ మట్టి తరలింపును అడ్డుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# ఐ. సి .డి.ఎస్ సూపర్వైజర్లపై అమర్యాదగామాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు

### - ఎస్సై రవీందర్ నాయక్

నేరేడుచర్ల డిసెంబర్ 29( నిజం చెపుతాం న్యూస్):రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పి.ఏ. ని అంటూ ఇరువురు ఐసిడిఎస్ సూపర్ వైజార్లు కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ కాల్ చేసి అమర్యాదగా మాట్లాడినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ ఆదివారం తెలిపారు, ఎస్ ఐ వివరాల ప్రకారం ఐ సి డి ఎస్ సూపర్ వైజార్ లుగా పనిచేస్తున్న బి రమాదేవి. యశోదలకు గత అక్టోబర్ 29న 7729036492 నెంబర్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీ .ఎ. ను మాట్లాడుతున్నానని మీ మండలంలో ఎన్ని అంగన్వాడీ టీచర్లు. ఆయాల పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అడిగి వాటి వివరాలను వాట్సప్ మెసేజ్ చేయాలని తెలిపినట్లు. ఆ ఫోన్ కాల్ గురించి సూపర్ వైజార్లు విచారించగా ఫేక్ కాలనీ గమనించి తమతో మంత్రి పి.ఏ.ని అని ఫేక్ కాల్ చేసి అమర్యాదగా మాట్లాడిన వ్యక్తిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని నేడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు.

# ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ అనూష తెలిపారు.వివరాల్లోకి వెళితే చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సుంకేపల్లి శంకరమ్మ వయసు 51 ఈమెకు ఒక కొడుకు ఒక బిడ్డ. ఇరువురికి వివాహాలు జరిగినవి.కొడుకు కరీంనగర్ నందు ఉద్యోగం చేస్తున్నాడు. కూతురు గోదావరిఖనిలో ఉంటుంది. మృతురాలు శంకరమ్మ భర్త శంకరయ్య కూడా కరీంనగర్లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు.శంకరమ్మ ఒక్కతే చొప్పదండిలో ఉంటుంది. ఒంటరితనంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో జీవితం పైన విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్ అతని బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా ఇంటిలో తలుపులు మూసి ఉన్నవి.తన తల్లిని ఎంత పిలిచినా కూడా తలుపులు తీయకపోయేసరికి అనుమానంతో కిటికీలో నుండి చూడగా రేకుల షెడ్డు రాడుకి చీరతో ఆత్మహత్య చేసుకున్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినాడు. ఇట్టి సంఘటనపై మృతురాలి కొడుకు అయిన సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.

# అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న.. ఎమ్మెల్యే సామేల్

- పలుమార్లు సీఎంతో నియోజకవర్గ అభివృద్ధిపై భేటీ ( చర్చ )
- అన్ని శాఖ మంత్రులతో సంబంధాలు పలు అభివృద్ధి పనుల ప్రారంభం
- నియోజకవర్గంలో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు,,



తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 29 నిజం చెపుతాం, మలిదశ ఉద్యమకారుడు గత 23 సంవత్సరాలు గా నియోజకవర్గ ప్రజల మధ్య గడుపుతూ ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి స్థానికుడు మందుల సామెల్ ను కాంగ్రెస్ పార్టీ ఆదరించి నియోజకవర్గ అభ్యర్థిగా పార్టీ టికెట్ ఇస్తే ప్రజలు నియోజకవర్గ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాని అత్యధిక భారీ మెజార్టీ ఓట్లు సాధించే గెలిపించి చరిత్రను సృష్టించారు... గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడం కోసం వారికి ఇచ్చిన హామీలను అమలు పరచడం కోసం అనునిత్యం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్న సామెల్ ను ప్రజలు అభినందిస్తున్నారు, పలుమార్లు సీఎంతో కలిసి నియోజకవర్గం అభివృద్ధిపై చర్చ,,,,,,,,,,,,,, నియోజకవర్గం గత పాలకుల కాలంలో అన్ని రంగాలలో వెదకబడి ఉన్న విషయాన్ని గమనించిన శాసనసభ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి తో అనేక సార్లు కలిసి ఇక్కడ ఉన్న సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో ఈ సంవత్సరం 19 కేటాయిస్తే మంత్రుల నియోజకవర్గంతో పాటు తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం ఇంటెగ్రేటెడ్ స్కూలు ఇవ్వడం సీఎం దగ్గర ఎమ్మెల్యేకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని ప్రజల అభిప్రాయం,, తిరుమలగిరి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 300 కోట్ల నిధులు కేటాయింపు పనుల ప్రారంభానికి శంకుస్థాపన వేసినట్లు తెలిపారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు,, మోత్కూర్ లో బస్సు డిపో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు,, అడ్డ గూడూరు మండలం రేపాక గ్రామంలో సర్వేనెంబర్ 165 లో కల185 ఎకరాల లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు కొరకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వ్యవసాయ సాగునీటి కోసం నియోజకవర్గ పరిధిలో 21 కోట్ల వ్యయంతో వర్తమానుకోట లక్ష్మీదేవి కాల్వ ,తాటిపాముల కోటమర్తి, మూసీ నదిపై చెక్ డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అడ్డగూడూరులో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇవేకాక సీఎంతో అనేకసార్లు చర్చించి ఎన్నో అభివృద్ధికి నిధులను నియోజకవర్గానికి ఇప్పటివరకు సంవత్సర కాలంలో సుమారు పలు అభివృద్ధి పనుల కోసం 1200 కోట్లు మంజూరు చేసిన ఘనత సామెల్కే దక్కింది.,,, వివిధ శాఖ మంత్రులతో అభివృద్ధి పథంలో,,, రోడ్డు భవనాలు నిర్మాణాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో 32 కోట్ల వ్యయంతో తిమ్మాపురం నుండి నూతనకల్ మండల కేంద్రం వరకు రోడ్డు పనుల ప్రారంభం నిర్మాణానికి నిధులు సరిపోకపోతే అధిక నిధులు కేటాయింపు కోసం ప్రతిపాదనలు చేసినట్లు పేర్కొన్నారు నూతనంగా ఏర్పాటు చేసిన మద్దిరాల ,నాగారం, అడ్డగూడూరు మండలాలకు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కొడకండ్ల వద్ద బయ్యన్న వాగు నుండి మామిడాల శివారులో కల కేతిరెడ్డి కాలువను పునర్నిర్మాణం కోసం 13 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు ఈ కాలువ మామిడాల గో, కుంటపల్లి ,మద్దిరాల నుండి పాలేరు వాగులో కలుస్తుందని అన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గ పరిధిలో 9 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవన నిర్మాణం కోసం ఒక కోటి ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు .వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహయ్య సహకారంతో నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్న ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు ఇవేకాక సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవడం నిరుపేదలకు విద్యాభ్యాసం వైద్య సేవలందించుకుంటూ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు,అభివృద్ధి పట్ల ప్రజల హర్షం ,, నియోజకవర్గ శాసనసభ సభ్యుడు స్థానికుడు కావడంతో స్థానిక సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రితో సన్నితంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడం పట్ల ప్రజలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# ఘనం గా నిర్వహించిన రాష్ట్రోపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ డిసెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్రోపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్.టి.యు. ప్రాంతీయ కార్యాలయ ఆవరణ లో సంఘ పతాకాన్ని హుజూర్ నగర్ మండల శాఖ అధ్యక్షులు అత్తి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల ప్రమోషన్,బదిలీల షెడ్యూల్ కు ఎటువంటి ఆటంకం కలుగకుండా ప్రభుత్వం నిర్వహించాలని , బడిబాట లో విద్యార్థుల నమోదు పెంచుటకు, మెరుగైన విద్యను విద్యార్థులకు అందించుటకు ఎస్.టి.యు. కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. నమస్తే ఉపాధ్యాయ పత్రికా సంపాదకీయ సభ్యులు రామిశెట్టి .శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "నిజాం ప్రభుత్వ కాలంలో రిజిస్టర్ కాబడి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో శాశ్వత సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయ సంఘం" నిరంతరం విద్యాలక్ష్య సాధన ,ఉపాధ్యాయ సంక్షేమం కోసం చరిత్రలో 77 వసంతాలుగా ప్రస్థానం కొనసాగిస్తూ నేడు 78వ వసంతంలోకి అడుగు పెడుతున్నసంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘమని తెలిపారు . రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ముక్కా.మధుసూదన్ రావు బాధ్యతతో పనిచేసి ,హక్కులకై ఉద్యమించే సంఘం ఎస్.టి.యు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ ఎం.వెంకటరమణ ,మఠంపల్లి మండల శాఖ ప్ర.కార్యదర్శి తేరాల.వెంకటేశ్వర్లు , హుజూర్ నగర్ ప్ర.కార్యదర్శి కోటగిరి .శివయ్య ,జి.ప.ఉ.పా.పెదవీడు ప్రధానోపాధ్యాయులు కీత. శ్రీనివాస్ రావు , బి.గోవింద్ నాయక్ , వాసిరెడ్డి .అన్నపూర్ణ ,కర్నే. వెంకటేశ్వరరావు, బుడిగె.గోవిందయ్య ,పరిమి .శ్రీనివాస్ కుమార్,ఆర్ .మంజునాద్ ,చింతల .శ్రీనివాస్ కుప్పాల .రామమూర్తి,చేపూరి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఫరిడవిల్లిన ఆధ్యాత్మిక శోభ





నేరేడుచర్ల డిసెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్: ధనుర్మాస మహెూత్సవాల లో భాగంగా ఆదివారం స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల నడుమ శాస్త్రోక్తంగా, అకుంఠిత దీక్షతో మహా సుదర్శన యాగం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన పూజారి,వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు నేతృత్వంలో ఎనిమిది మంది వేద పండితులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద గోదారంగనాథ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కోదండ రాముడి కి పంచామృతాలతో అభిషేకం చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన యజ్ఞ శాలల వద్ద పలువురు దంపతులు పీఠలపై కూర్చోనగా మొదట గణపతి పూజతో మొదలుపెట్టి యజ్ఞ గుండంలో హారతి కర్పూరంతో అగ్నిని వెలిగించి పూజా ద్రవ్యాలతో, సుదర్శన మంత్రాలతో యాగ తంతును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. పూర్ణాహుతి అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. విశేష రీతిలో హాజరైన భక్తులతో ఆధ్యాత్మికత ఫరిడవిల్లింది. ఈ యాగంలో పులిజాల వెంకటరమణారావు, తడకమళ్ల నరసింహస్వామి, మురారిశెట్టి రమేష్, గోళ్ళ సుధాకర్, నిమ్మగడ్డ సుబ్బారావు, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, వీరమల్ల సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య , మా శెట్టి మోహన్, బాలెన సైదులు ,కందిబండ శ్రీనివాసరావు, జగిని సురేష్, సైదాచారి, వంకాయల శ్రీనివాసరావు, బోనగిరి అంజయ్య, యర్రంశెట్టి జానయ్య దంపతులు కూర్చోనగా ఉప్పల కృపాకర్, రాచకొండ రామ్మోహన్ రావు, మురారి శెట్టి రమేష్, రత్నం లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమంలో పాప కొండపల్లి శ్రీ లక్ష్మీ పుట్టినరోజు వేడుకలు



హుజూర్ నగర్ డిసెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ అనంతరం డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూకొండపల్లి ఉషా గోపి కొండపల్లి శ్రీ లక్ష్మీ కూతురు పుట్టినరోజు అని కుటుంబ నాకు ఫోన్ చేసి మా కూతురు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు బియ్యం పంపిణీ అని చెప్పడంతో వెంటనే జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమం ఫౌండర్ ధన్ పాల్ కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి 25 కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కూతురు పుట్టినరోజు ఈ చిన్నపిల్లల అనాధాశ్రమంలో జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు,దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవునితో సమానమని అంటారు కదామరి ఈ చిన్నపిల్లల పట్ల ఆ దేవునికి చిన్నచూపు ఎందుకోఏ దిక్కు లేని ఈ పసిపిల్లలు కూడా మన బిడ్డల లాంటివారే కదా. ఎందుకు అమ్మానాన్న లేని ఇలాంటి అనాధ పిల్లలపై కనికరం ఉండదుపిల్లలు దైవంతో సమానము. పెద్దలు చిన్నలు మిత్రులు అందరూ ఆలోచించండి మన వంతుగా చేసే సహాయం ఇలాంటి అనాధ పిల్లలకు చేసే సాయం వాళ్లకి ఒక రోజు ఆకలి తీరుస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో బొల్లెద్దు అరుణ్ మరియు ఆశ్రమం పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణపూర్ మండల మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పోలోజు జంగయ్య చారి అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ గుత్త ఉమ ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి.ఈ నేపద్యంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబానికి 5,000 రూపాయలు హార్దిక సహాయం అందజేశారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు ఉప్పరగోని యాదయ్య, రాచకొండ రమేష్ బాబు,చిలువేరు అంజయ్య, చిలువేరు నరసింహ్మ,బద్దుల మురళి యాదవ్,మరగోని శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు,వాజిత్, ఈసం శివ,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు




నెరేడుచర్ల్ డిసెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సర వేడుకల్లో శాంతిభద్రతకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు.గతంలో గంజాయి సేవించిన అనుమానితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాబోయే నూతన సంవత్సరం దృష్టిలో పెట్టుకొని గంజాయి సేవించకుండా 15 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి, హెచ్చరికలు జారీ చేశారు.